RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 24 పేజీలు: 08 మంగళవారం 08 జూలై 2025

## వచ్చే ఎన్నికల్లో మహిళలకు

# 60 ఎమ్మెల్యే సీట్లు



ప్రజా గొంతుక డెస్క్ వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోందని వెల్లడించారు.ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ వర్సిటీలో “వన మహోత్సవం” కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ మాట్లాడారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడా మహిళా సంఘాల్లో చేరాలని సూచించారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు రుణాలు అందించామన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం చెప్పారు. ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు.. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామన్నారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.



# జగన్‌లో మార్పు లేదు

ప్రజా గొంతుక డెస్క్ జగన్ రెడ్డిలో మార్పు రాలేదని, ఇప్పటికీ

హెలికాప్టర్లలోనే తిరుగుతున్నారని మంత్రి నారా లోకేశ్

విమర్శించారుజగన్ పర్యటనలలోనే ముగ్గురు చనిపోయారని, నిబంధనలు పాటించమంటే ప్రతీకారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యకర్త కారు కింద పడినా కనీసం దిగి చూడలేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో తిరగడమంటే మనుషుల్ని చంపడమా అని ప్రశ్నించారు.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, అలకలు మానేసి ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకునేందుకే నియోజకవర్గాల పర్యటనలు చేస్తున్నామని, అభివృద్ధి, సంక్షేమం అన్నీ కార్యకర్తలతో చర్చించి చేస్తామని చెప్పారు. బాబుగారి నిర్ణయానికి తలవంచి పనిచేస్తానని, పార్టీ ముందు, కార్యకర్తలు మొదటి స్థానం అని స్పష్టంచేశారు.



## ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌ల నియామకం..

ప్రజా గొంతుక డెస్క్ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేయడంలో కాంగ్రెస్ నిమగ్నమైంది. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించిన టీపీసీసీ..తాజాగా ఉమ్మడి జిల్లాల వారీగా ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. 10 జిల్లాల ఇన్‌ఛార్జ్‌లతో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ జూమ్ వేదికగా సమావేశం నిర్వహించారు.ఉమ్మడి జిల్లాలఇన్‌ఛార్జ్‌లు..ఖమ్మం వంశీచంద్‌రెడ్డి,నల్గొండ సంపత్‌కుమార్,వరంగల్ అడ్లూరి లక్ష్మణ్,మెదక్ పొన్నం ప్రభాకర్‌హైదరాబాద్ జగ్గారెడ్డిమహబూబ్‌నగర్ కుసుమ కుమార్,ఆదిలాబాద్  అనిల్ యాదవ్,కరీంనగర్  అద్దంకి దయాకర్‌నిజామాబాద్ అజ్మతుల్లా హుస్సేన్,రంగారెడ్డి  శివసేన రెడ్డి.

# తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఐసెట్ ఫలితాలువిడుదల అయ్యాయి. రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ, కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈ పరీక్ష ఫలితాలు నేడు విడుదలయ్యాయి.2025-26 విద్యా సంవత్సరానికి సంభందించిన ప్రవేశాల కోసం జూన్ 8, 9 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహించారు. మొత్తం 64,938 మంది విద్యార్థులు ఐసెట్ రాయగా.. 58,985 మంది ఉత్తీర్ణులు అయ్యారు.




## మొబైల్ రీఛార్జ్ ధరలు మళ్లీ పెంపు..?




ప్రజా గొంతుక డెస్క్ త్వరలో మొబైల్ రీఛార్జ్ ధరలను మళ్లీ పెంచేందుకు టెలికాం సంస్థలు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

## మీడియాపై దాడులు చేస్తే ఖబడ్దార్



ప్రజా గొంతుక డెస్క్ మీడియా సంస్థలపై బీఆర్ఎస్ దాడులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025



# దొంతి గోశాలలో అరటి పండ్లు వితరణ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 07:

మెదక్ జిల్లా. శివంపేట మండలం దొంతి వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద గోశాలలో సోమవారం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన చింతల భవాని, మహేందర్ ముదిరాజ్ అరటి పండ్లు బహుకరించారు. దాతలు ముందుకు వచ్చి గోశాలలో గోవులకు పశుగ్రాసం అందించాలనికోరుతున్నారు. దొంతి గోశాల వ్యవస్థాపకుడు సుబ్రమణ్యం శర్మ, శంకర్ శర్మ, బుద్ధుల భిక్షపతి తదితరులు ఉన్నారు.

# పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





మంచిర్యాల సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలనీ జిల్లా కలెక్టరేట్ కుమార్ దీపక్ కి వినతిపత్రం అందజేసినారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో గత 6 సంఎంరాల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు. వడ్డీలు తెచ్చి మరి విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేసిన పరిస్థితి ఉంది.ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు.అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 13 లక్షల మంది విద్యార్థులు బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కళాశాలలు అయితే ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.గతంలో కూడా అనేకసార్లు ఉన్నత అధికారులకి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది అంతే కాదు పలు సార్లు కళాశాలలు కూడా బంద్ పెట్టడం జరిగింది అయినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి స్పందన లేదు. కనీసం ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చెయ్యాలి భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ)మంచిర్యాల జిల్లా కమిటీ కోరుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలి,లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పెద్దయతున్న అధికారుల కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ముట్టడిస్తాం పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బాధే రత్నవేణి, జిల్లా కమిటీ సభ్యులు భారత్, నిఖిల్ నస్పూర్ మండల కమిటీ సభ్యులు నిమిష, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# 282 జీవోను రద్దు చేయాలి..సిపిఎం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

10 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం 282 జీవోను విడుదల చేసింది. జీవో ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ మధిర పట్టణ మండల కమిటీ ల ఆధ్వర్యంలో స్థానిక భగత్ సింగ్ విగ్రహం వద్ద జీవో కాపీలను తగలబెట్టి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా అనేక చట్టాలను తీసుకొస్తూ కార్మికుల ఇబ్బందులు పెట్టాలని చూస్తుందని ఆ కార్మిక చట్టాలను రద్దు చేయాలని ఒకవైపున దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ధర్నాలు చేస్తూ ఉంటే ఈ కార్యక్రమాలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతిస్తూ మరొకవైపున ఆ చట్టాలలో ఉన్న పది గంటల పని విధానాన్ని అమలు పరచాలని జీవో తేయటం కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఉన్న వైఖరి స్పష్టమైనదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 గంటల పని విధానం తెచ్చిన జీవోను వెంటనే రద్దు పరచాలని లేనియెడల కార్మిక నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ మండల కార్యదర్శి పడకండి మురళి మందా సైదులు జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు పాత నేను రామనర్సియా తేలపోలు రాధాకృష్ణ పెంటి వెంకటరావు, ఓట్ల శంకర్రావు పుచ్చకాయ కిషోర్ అప్పల శ్రీనివాసరావు ఒక్క మోహన్ రావు నోముల మల్లాచారి పారుపల్లి సాంబశివరావు నామాల శ్రీను ధనలక్ష్మి నాయుడు శ్రీరాములు పట్టణ మండల కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు..




# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం.

ఉద్యాన అధికారి ఏ విష్ణు......
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలంలోని సిద్దినేనిగూడెం గ్రామంలో రైతు సురంశెట్టి కిశోర్ భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో మధిర ఉద్యాన అధికారి ఎ.విష్ణు వ్యవసాయ అధికారి సాయిదిక్షిత్ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రామ కృష్ణ పాల్గొన్నారు.ఉద్యాన అధికారి విష్ణు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం 200 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది. ఆయిల్ పామ్ పంటకు %ాజ డూు% లకు 100 శాతం బీసీ లకు మరియు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది.ఈ విధంగా ఆయిల్ పామ్ మొక్కలకు తోట నిర్వహణ ఖర్చులకు నాలుగు సంవత్సరాల వరకు మరియు డ్రిప్ ఇరిగేషన్ కు ఒక ఎకరానికి 50 918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 07:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన పడలపల్లి నర్సింలు మరణించడం జరిగింది.గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి స్వయంగా వచ్చి బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని 5000 వేల రూపాయలు తన సొంత నిధులనుండి ఇవ్వడం జరిగింది.

# మిషన్ భగీరథ నీటిలో వానపాములు.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలని వాసులు

ప్రజా గొంతుక (నర్సాపూర్ జులై 07)



నర్సాపూర్ మున్సిపాలిటీ లోని రెండవ వార్డులో మిషన్ భగీరథ నీటిలో వానపాములు వస్తున్నాయని,వాటితోపాటు ఇసుక కూడా రావడంతో కాలని వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షా కాలంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి ప్రభుత్వ అధికారులు ఓవైపు అవగాహన కల్పిస్తుంటే మిషన్ భగీరథ నీటిలో వానపాములు రావడం తో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కాలని వాసులకు శుభ్రమైన నీటిని అందించకుండా ప్రజారోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని పలువురు మండి పడుతున్నారు. కలుషితమైన నీటిని త్రాగడం వలన రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ,ఇప్పటికైనా మిషన్ భగీరథ ద్వారా శుభ్రమైన మంచి నీటిని సరఫరా చేయాలని కాలని వాసులు కోరుతున్నారు.



# రైతులకుపంటలబీమాకల్పించాలి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 07:

తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ తరఫున సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కలిసి అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతుల విన్నపాన్ని మన్నించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకమును తక్షణమే అమలుపరిచి రైతులను ఆదుకోవలసినదిగా తెలంగాణ రైతు రక్షణ కమిటీ తరపున జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్,జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముల మైసయ్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం, కార్యదర్శి బోయిని రమేష్ యాదవ్ కార్యవర్గ సభ్యులు లంబ పరశురాములు పాల్గొన్నారు.



# ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా సోమవారం రామకృష్ణాపూర్ పట్టణం తిలక్ నగర్ లో నివసిస్తున్న కొండ్రు రవి .గత కొన్ని రోజులు గా లివర్ సమస్యతో బాధపడుతున్నాడు.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని ఆత్మీయ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చెక్ రూపంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసినారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు : ఎస్ మహేందర్ , అధ్యక్షుడు కె తిరుపతి , ట్రెజరరీ : టి సురేష్ , సభ్యులు జె సతీష్ ,శరత్ బాబు,వెంకటేష్,కె అశోక్,బి తిరుపతి,కె సంపత్,బి లక్ష్మణ్,జె శ్రీనివాస్ ,బి.భూమేష్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మరోసారి నిజాయితీ చాటుకున్న
## మధిర డిపో ఆర్టీసీ డ్రైవర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర డిపో బస్సు నెం టీ ఎస్ 04%%0309 సూపర్ లక్సరీ బస్సు బి ఎహె ఈ ఎల్ నుండి మధిర కు వస్తుండగా ఒక ప్రయాణికుడు పేరు సి ఎహె హనుమంత రావు ఊరు నారాయణపురం (బోనకల్-మండలం) జె ఎన్ టీ యూ నుండి బోనకలు క్రాస్ రోడ్ కు ప్రయాణం చేస్తూ తన యొక్క బ్యాగ్ ను తను కూర్చున్న సీట్ లో మర్చిపోయి బస్సు ను బోనకల్ క్రాస్ రోడ్ లో దిగి వెళ్ళినారు.బస్సు డిపో కి వెళ్ళిన తర్వాత బస్సు లో బ్యాగ్ ఉండడం గమనించిన ఆ బస్సు డ్రైవర్ అయినా ఏ.వెంకటేశ్వర్లు 827132 బ్యాగ్ ను చెక్ చేయగా అందులో2000/ నగదుబంగారపు నక్లేస్బంగారపు చైన్బంగారపు చెవి దిద్దులుమొబైల్ ఫోన్ఉన్నవి తిరిగి సదరు ప్రయాణికుడు బ్యాగ్ ని మర్చిపోయిన విషయం గ్రహించి డిపో వద్దకూ రాగ సుమారుగా 10,00,000/-(అక్షరాలా పది లక్షల రూపాయల) విలువ చేసే వస్తువులను సదరు ప్రయాణికుడి కి ట్రాఫిక్ ఇంచార్జ్ బి వెంకటేశ్వర్లు మధిర బస్టాండ్ కంట్రోలర్ ఎస్ కె కాలేషా మరియు సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో లో బ్యాగ్ ను ప్రయాణికుడికి అందజేయడం జరిగింది. పోయిన బ్యాగ్ ని తిరిగి అందజేసినందుకు డ్రైవర్ కి మరియు డిపో మేనేజర్ డి శంకర్రావుకి మధిర డిపో సిబ్బంది కి ఈ సందర్భంగా సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## జులై 9 న జరిగే సార్వత్రిక సమ్మె ను
## విజయవంతం చేయండి

సీఐ టి యు జిల్లా కార్య దర్శి సాయిలు ప్రజా గొంతుక (హత్నూర జులై07)



జులై 9న సీఐ టి యు ఆధ్వర్యంలో జరుపా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐ టి యు జిల్లా కరదర్శి సాయిలు అన్నారు. హత్నూర మండలం లోని డౌల్తా బాద్ లో సోమవారం నాడు వివిధ పరిశ్రమల వద్ద ఆటో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా సాయిలు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ గా తెచ్చి పెట్టుబడి దారులకు అనుకూలంగా వ్యవరిస్తుందన్నారు.పరిశ్రమల్లో ఉత్పత్తి చేస్తున్న కార్మికుల హక్కుల ను హరించి లాభాల కోసం ఆలోచించే పెట్టుబడిదారుల కోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన విమర్శించారు.నాలుగు లేబర్ కోడ్స్ అమలు ఐతే కార్మికులకు సమ్మె చేసే హక్కు ,యునియన్ పెట్టుకునే హక్కు,పని 8 గంటలకు బదులు 12 గంటలకు అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.వంద సంవత్సరాల క్రితం జరిగిన కార్మిక వర్గ పోరాటంతోనే ఈ హక్కులు సాధించామని అన్నారు. ఈ విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్యక్రమాలు చేస్తుంటే పోరాటం తప్పదన్నారు.జులై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జిల్లా,మండల,పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మిక వర్గాలు స్వచ్ఛందంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి,జిల్లా ఉపాధ్యక్షులు మంగా, హత్నూర మండల నాయకులు శేఖర్,షబ్బీర్,శ్రీ రాములు,నర్సింలు,శ్రీనివాస్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## ఇబ్రహీంపేటలో ఘనంగా
## మొహరం వేడుకల ముగింపు..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:07

నల్గొండ జిల్లా అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో మొహరం వేడుకలను ముజావర్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయుట జరిగినది.. హిందూ ముస్లిం సోదరులు పాల్గొని అలాయి బలాయి ఆడినారు పీర్ల దట్టిలను పూనకంతో ఉన్నవారు నిప్పుల కొలిమి దాటుకుంటూ సందడి చేశారు...తదనంతరం గ్రామమంతట ఊరేగింపుగా సాగనంపినారు...ఇట్టి కార్యక్రమంలో ముస్లిం సోదరులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంజత్ ఖాన్,లతీఫ్ ఖాన్, ఈసుబ్ ఖాన్,అస్లం, అఫ్రోజ్ ఖాన్, ఫెరోస్ ఖాన్,రహమత్ ఖాన్ ,జన్ను,రియాజ్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, జల్ల పుల్లయ్య, ముజావర్లు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామిని
## దర్శించుకున్న వేణుగోపాల్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 8 :



మెదక్ జిల్లా. శివంపేట మండల పాంబండ గ్రామ నివాసి, శివంపేట ప్రాథమిక సహకార సంఘము వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని వేణుగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొంది మండలానికి సేవా కార్యక్రమాలను మరెన్నో చేయాలని ఆలయ వేద పండితులు ఆశీర్వదించడం జరిగింది.



## జిల్లా ఎస్పీ ని కలిసిన తెలంగాణ
## రైతు రక్షణ సమితి నాయకులు

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 07:

తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ తరపున మన మెదక్ జిల్లాకు కొత్తగా వచ్చినటువంటి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.రైతుల సమస్యలు ఏమున్నా తమ వంతు సహాయంగా రైతులకు న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పత్రాల యాదగౌడ్,జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముళ్ల మైసయ్య యాదవ్, ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం,ముఖ్య సలహాదారులు మిరియాల చంద్రశేఖర్, కార్యదర్శి బోయిని రమేష్,కార్యవర్గ సభ్యులు ఎల్లం యాదవ్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్ లో ఘనంగా
## మొహర్రం వేడుకలు

ప్రజా గొంతుక షాపూర్ నగర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో ముస్లీం సోదరులు చోటు, స్థానికులు ముద్దాపురం కృష్ణ గౌడ్, జోగిపేట శ్రీనివాస రాజు గౌడ్ సహచరులతో కలిసి శనివారం మొహరం (పీర్ల పండగ) పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆడుతూ పాడుతూ పురవీధుల గుండా పీర్లను ఊరేగిస్తూ మొహరం పండగ (పీర్ల పండగ) యొక్క విశిష్టతను చాటిచెప్పారు.వాడవాడలా హస్సేన్ - హుస్సేన్, బీపాత్మ పీర్లకు మొక్కులు చెల్లించుకున్నారు. నాటి హస్సేన్ హుస్సేన్ ల చరిత్రను పాటలరూపంలో “ఆశన్నూశన్నన్నదమ్ములే (హసేన్ - హుస్సేన్ అన్నదమ్ములే) ఆశన్నా ఊశన్నాలాల” అంటూ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ “అస్సేయ్ దూలా” అంటూ దూల దుంకుతూ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ముద్దాపురం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... నాడు ధర్మానికి అధర్మానికి మధ్య జరిగిన యుద్ధమే నేటి ఈ మొహర్రం పండగకు ప్రతీక అని కొనియాడారు.నాడు యూదులు అనేక అధర్మ కార్యకలాపలకు పాల్పడుతూ, బలవంతుడిదే రాజ్యం అన్నట్లుగా వ్యవహరిస్తూ, అన్యాయాలు అధర్మాలు, అరాచకాలు సృష్టిస్తూ,అమాయక ప్రజలను పట్టిపీడిస్తూ, నిరంకుశ పాలన కొనసాగిస్తూ... అన్యాయంగా మహమ్మద్ ప్రవక్త మనవళ్ళు అయిన హస్సేన్ హుస్సేన్ అలీ వంశానికి చెందిన 72 మంది వారసుల పై అధర్మ యుద్ధాన్ని ప్రకటించారన్నారు. అందులో భాగంగా ఇరాన్ - ఇరాక్ ఇజ్రాయెల్ ప్రాంతంలోని కర్బలా యుద్ధ మైదానంలో లక్షలాది మంది నిరంకుశ యూదులతో హస్సేన్ హుస్సేన్ సోదరులు వారి 72 మంది వారసులతో కలిసి పది రోజులపాటు వీరోచిత పోరాటం చేసి వీరమరణం పొందారన్నారు.అ హస్సేన్ హుస్సేన్ వంశీయుల వీర గాధనే నేడు మనం జరుపుకుంటున్న మొహర్రం పండగ ( పీర్ల పండగ ) అని గుర్తుచేశారు. సమాజ శ్రేయస్సు కోసం నాడు వారు చేసిన ధర్మపోరాటానికి ప్రతీకగా నాటి నుండి నేటి వరకు మనమంతా కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్న పండగనే మొహర్రం పండగ (పీర్ల పండగ) అని అన్నారు. మనమంతా వారి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ధర్మ బద్ధంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ, ముస్లిం సోదరులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## 20082 రద్దు చేయాలని
## తహసిల్దార్ కు వినతి పత్రం.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి

మెదక్ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పని గంటల పెంపు జీవో నెంబర్ 282 రద్దు చేయాలని శివంపేట తహశీల్దార్ కమలాద్రి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ దుకాణములు మరియు స్థాపనాల చట్టం 1988లో సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జులై 5న జీవో నెంబర్ 282ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దీని ద్వారా 10 దినాన్ని చట్టబద్ధం చేసిందని అన్నారు. ఈ జీవో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు లాభాల కోసమే ఉద్దేశించబడిందని అన్నారు. ఈ జీవో అమలు అయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని అయిన మండిపడ్డారు. జీవోలో 10 గంటల పని దినం అని చెబుతూ వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నది. అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలకు మించకుండా ఉండాలని తెలిపిందనీ అన్నారు. ఈ జీవో ద్వారా సులభతర వ్యాపారులకు దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్న తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలకు చేకూర్చదని అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను అమలు చేయడానికి అమలు చేస్తున్న సందర్భంలో లేబర్ కోడ్ లో ప్రతిపాదించిన పది గంటల పని దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని లేకపోతే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సైదమ్మ,ఆగమయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025



## వనమహోత్సవంలో ముఖ్యమంత్రికి ఘనసన్మానం

శంషాబాద్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కారం
శంషాబాద్, జూలై 7 (ప్రజా గొంతుక):

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రిని శంషాబాద్ మండల కాంగ్రెస్ నేతలు ఘనంగా సత్కరించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జలపల్లి నరేందర్, ఎస్సీ విభాగ ఉపాధ్యక్షుడు దప్పు నవీన్, సంజయ్ యాదవ్, ధనుంజయ్, ఇస్మాయిల్, గణేష్ నాయక్, రమేష్, అశోక్, అంజన్న, రాముల నాయక్, రవి నాయక్, రఘు, కృష్ణ, నరసింహ ముదిరాజ్, దేవేందర్ కుమార్, సంజు, జగదీష్, శ్రీనాథ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు.అనంతరం నేతలు మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి, దానిని పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి పర్యటనతో మండలవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వఆవిర్భావదినోత్సవం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సంఘం ఆధ్వర్యంలో 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్.అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ పలువురు ప్రశంసహించారు.మంద కృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం వలననే ఎస్సీ వర్గీకరణ జరిగినదని, మాదిగలోని ఉప కులాలకు న్యాయం జరుగుతుంది అన్నారు. మంద కృష్ణ మాదిగ 59వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఒకరికి ఒకరు కేక్ తినిపించుకోవడం జరిగింది.సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు నాగని వెంకట్ రాములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుప్పలి వెంకటేశం,మండల దళిత సంఘం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింహులు,మండల దళిత సంఘం మాజీ అధ్యక్షులు గజ్జి లక్ష్మయ్య, సీనియర్ దగ్గుల సురేష్,జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు అధికార ప్రతినిధి నల్లమల్ల మొగులయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూర్ వెంకటయ్య,ఉపాధ్యక్షులు దూలకాడి మొగులయ్య,ప్రచార కార్యదర్శి పోతగల బాలకృష్ణ,సాంస్కృతిక అధ్యక్షులు బక్కని వెంకటయ్య, వాళ్ల హనుమంతు,పడగల భాస్కర్,గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొమ్మ బాబు,మేకుల యాదగిరి,మంచన్పల్లి పల్లి నరసింహులు,పోతగల గోపాల్,తుప్పలి వెంకట్ రాములు,జంబు భీమయ్య, శ్రీను,నాగని మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

డాక్టర్ చెరుకు సుధాకర్ హైదరాబాద్ జూలై 7 బాగు లింగంపల్లి ప్రజా గొంతుక డిస్క్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు ఆయన సోమవారం ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఏర్పాటు చేసిన సమావేశం.కు. ముఖ్య అతిథిగా హాజరై.మాట్లాడుతూ. ఉద్యమకారులు లేనిదే తెలంగాణ రాష్ట్రం లేదన్నారు.త్యాగాలు చేసిన ఉద్యమకారులు అనేకమంది ఆర్థికంగా నష్టపోయి అనేక మంది ఇప్పటికే చనిపోయారని మరికొంతమంది చితికిపోయారని ప్రభుత్వాలు ఉద్యమకారులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగానే మన రాష్ట్రంలో అమలు చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి జనరల్ సెక్రటరీ బత్తుల సోమయ్య ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి విద్యార్థి నాయకుడు రాజేంద్రప్రసాద్ డోలకు యాదగిరి..సుదమల్ల అంజలి భోగి పద్మ ఫక్రుద్దీన్.ఏలుగు కవిత.. గడ్డమీది పరశురాములు. గంధముల శ్రీనివాస్ గంగాధరి సత్తయ్య ఏ స్వామి. అరుణ. రాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దు

మద్యపానం మరియు డ్రగ్స్ కి అలవాటు పడకుండా బాగా చదువుకొని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలి.
సురక్ష పోలీస్ కళా బృందం మహబూబ్ నగర్. కుల్కచర్ల,
ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):





మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి ఆదేశాల మేరకు సురక్ష పోలీస్ కళాబృందం మరియు మహబూబ్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బసప్ప సమక్షంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సురక్ష పోలీస్ కళాబృందం మరియు ప్రధానోపాధ్యాయులు బసప్ప మాట్లాడుతూ "జీవితంలో ఉన్నతంగా జీవిస్తూ,మీ కుటుంబానికి అండగా ఉంటూ, సమాజానికి మేలు చేయాలనుకనే మీలాంటి యువతకు,అవరోధంగా లేదా అడ్డుపడే నాలుగు అంశాల గురించి" విద్యార్థి విద్యార్థులకు అవగాహన చేయడం జరిగినదని అన్నారు.అందులో ఒకటి ప్రేమ, రెండు బాల్య వివాహాలు,మూడు పోక్సో కేసులు మరియు నాలుగు మత్తు పదార్థాలకు బానిస కావడం. విద్యార్థులు ఎవరు కూడా ఈ వయసులో ప్రేమ జోలికి వెళ్లకుండా ఉపాధ్యాయులు చెప్పినా పాఠాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని బుద్ధిగా చదువుకోవాలని సూచించారు.అలాగే ప్రేమ అనే ముసుగులో పడకుండా,యుక్త వయస్సు రాకుండానే వెళ్లిపోయి ఎవరికి తెలియకుండా పెళ్లిళ్లు చేసుకోవడం వలన మీ జీవితాన్ని స్వయంగా మీరే నాశనం చేసుకుంటున్నారని అన్నారు.అలాంటి వారిపై ఫోక్సో కేసులు నమోదు చేసి చట్టపరమైన శిక్షలు వేయిస్తున్నామని హెచ్చరించారు.అలాగే మీకు తెలిసిన వారిలో ఎవరికైనా బాల్య వివాహం చేయదలుస్తుంటే వెంటనే 1098 కి కాల్ చేసి వివరాలు తెలుపవలసిందిగా కోరారు. మద్యపానం మరియు డ్రగ్స్ కి అలవాటు పడకుండా బాగా చదువుకొని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు.సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నతంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నవపేట ఎఎస్ఐ, పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు పై ఆగ్రహం

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన నేపథ్యంలో, భద్రతా చర్యల పేరిట బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం తీవ్ర ఉద్వేగానికి దారితీసింది. ఈ అరెస్టులకు నిరసనగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉందన్నారు. "ప్రజల పక్షాన, ప్రజల గొంతుకగా నిలుస్తే అరెస్టు చేయడం హేమాహేమీల చర్య. ఇది ప్రజాస్వామ్యంపై దాడికి సమానం," అని ఆయన ఆరోపించారు. మన్ననూరులో ఎస్టీ సోదరుల కోసం నిర్మిస్తున్న ఇళ్లలో కేంద్రం వాటా ఎంత..? రాష్ట్రం వాటా ఎంత? అనే అంశంపై మంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఈ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత ఉండాలని, నిజంగా అర్హులైన నిరుపేదలకు ఆ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ డిమాండ్లు నెరవేరకపోతే, బీజేపీ అధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అమ్రాబాద్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు నోముల శంకర్ గౌడ్, బాత్క అరవింద్ యాదవ్, నోముల అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

గండీడ్ జులై 7 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రానికి చెందిన బైండ్ల పరశురాం అనే 10 సంవత్సరాల అబ్బాయి నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5000వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది అదేవిదంగా గండీడ్ మండల కేంద్రానికి చెందిన క్రీ"శే" కొమ్ము ముద్దమ్మ వయస్సు 65 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు భగవంతు రెడ్డి మాలెల వెంకన్న గౌడ్ గుముడాల చెన్నయ్య గార్లు 5000వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్లపల్లి మల్కయ్య, కొమ్ము అనిల్ కుమార్, హుస్నాబాద్ వెంకటయ్య, చిట్లపల్లి సునీల్, చిట్లపల్లి కిష్టయ్య, బందెయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 20న గాంధారి మైసమ్మ బోనాల జాతర ఏర్పట్లను పరిశీలించిన సీఐ శశిధర్ రెడ్డి ఎస్సై రాజశేఖర్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సోమవారం ఈనెల 20వ తేదీన జరగబోయే గాంధారి మైసమ్మ బోనాల జాతర ఏర్పాట్లను మందమరి సీఐ శశిధర్ రెడ్డి స్థానిక ఎస్సై రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు తో పరిశీలించి జాతర లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు.



## ఘనంగా నిర్వహించిన మందకృష్ణ మాదిగ 60వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా సోమవారం రామకృష్ణాపూర్ పట్టణంలో ఎమ్మెస్ ఎఫ్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ 60 జన్మ దిన వేడుకలు టౌన్ అధ్యక్షులు రాచర్ల సరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కన్నూరి రాజేందర్ ఆరింద సతీష్ మాజీ అధ్యక్షులు రేణిగుంట్ల పోశం కాదాసి సంపత్ ఆర్ముల పోశం సలిగొమ్ముల రమేష్ దాసరపు ఆగయ్య రామిళ్ళ మల్లేష్ పూర్ణచందర్ కలువల శ్రీనివాస్ కలువల శంకర్ సుభాష్ గట్టయ్య స్వామి రాచర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎంఆర్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై::07**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ఎంఆర్పీఎస్ ఆవిర్భవించి నేటికీ 31 సంవత్సరాల సందర్భంగా, గౌరవనీయులు మంద కృష్ణ మాదిగ గారి పుట్టినరోజు సందర్భంగా ధూళిమిట్ట మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి నాచగోని పద్మ వెంకట్ గౌడ్ గారు మాదిగ జాతి ఆత్మగౌరవ పతాకాన్ని ఎగరవేశారు.అనంతరం కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సిద్దిపేట జిల్లా సీనియర్ నాయకులు సుందరగిరి భాస్కర్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ మాదిగ ఉప కులాలు సామాజికంగా ,ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా వెనుకబాటుతనాన్ని ఆనాడు గౌరవనీయులు మందకృష్ణ మాదిగ గారు క్షుణ్ణంగా పరిశీలన చేసి మాదిగ మాదిగ ఉపకులాలు ఆత్మగౌరవంతో జీవించాలన్న ఆర్థికంగా ,రాజకీయంగా, విద్యాపరంగా ఉద్యోగపరంగా, నాయకత్వపరంగా సమానత్వము పొందాలంటే దానికి ఏకైక మార్గము ఏబిసిడి వర్గీకరణ అని దృఢంగా విశ్వసించి ఆనాటి ఆంధ్రప్రదేశ్ నేటి తెలంగాణ రాష్ట్రాలలో ఈ దేశంలో ఉండబడే కలిసి వచ్చిన అన్ని రాష్ట్రాలలో విస్తృతంగా పర్యటించి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధన ఉద్యమంలో మడమ తిప్పకుండా వెనుతిరగకుండా మాదిగ మాదిగ ఉపకులాలను ఏకీభవించుకుని నాటి నుండి నేటి వరకు సుదీర్ఘమైన ఉద్యమ పోరాట ఫలితం పోయిన సంవత్సరము ఆగస్టు ఒకటో తారీకు 2024 సంవత్సరంలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు చంద్ర చూడు గారి నేతృత్వంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి మనందరికీ తెలిసిందే ఆ తీర్పు ఆధారంగా, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి శాసనసభ ఆమోదంలో ఎస్సి ఏబిసి వర్గీకరణ మన పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో వర్గీకరణ జరిగింది.ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంతో పాటు వృద్ధుల కొరకు వికలాంగుల కొరకు వితంతువుల కొరకు అనేక సామాజిక ఉద్యమాలు చేసిన ఘనత గౌరవనీయులు మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం అని తెలియజేస్తున్నాం. నేడు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ పెరగడానికి ప్రధాన కారణం కృష్ణ మాదిగ గారి నాయకత్వం పోరాట ఫలితం అని గుర్తు చేశారు. భారతదేశంలో అట్రాసిటీ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసివేయాలని నానా ప్రయత్నాలు చేస్తే ఈ భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల అణగారిన దళిత ప్రజలను సమీకరించి ఢిల్లీలో జంతర్ మంతర్ లో ఉద్యమాలు చేసి భారత పార్లమెంట్లో ఆమోదంతో రాజ్యాంగంఆర్టికల్ 9 లో విధంగా ఎస్సి ఎస్టి అట్రాసిటీ చట్టాన్ని చట్టపరంగా చట్టబద్ధత వచ్చేవరకు పోరాటం నడిపిన ఘనత కూడా మహాత్ములు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పోరాట ఫలితమని తెలియజేస్తున్నాం.ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ఎక్కడ అణిచివేసిన ఎక్కడ అగ్రైత్యాలు జరిగిన అత్యాచారాలు జరిగిన ముక్తకంఠంతో ఖండించాల్సిన చోట ఖండించి ప్రశ్నించిన నాయకుడు గౌరవనీయులు మందకృష్ణ మాదిగ గారు అని తెలియజేస్తున్నాను.ఈ దేశంలో ఈ రాష్ట్రంలో అణగారిన దళిత, బహుజన వర్గాలకు చెందాల్సిన రాజకీయ, సామాజిక ,ఉద్యోగ, విద్య, ఉపాధి, వివిధ రంగాలలో రిజర్వేషన్, ఫలితాలు అందే వరకు ఉద్యమం కొనసాగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీమతి పద్మ లక్ష్మణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నా రోజు విజయకుమార్, మాజీ ఉపసర్పంచులు తుజాలపురం కనకయ్య, మాజీ వార్డు సభ్యులు తాళ్లపల్లి కనకయ్య, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ ,వికలాంగుల నాయకులు పోతరాజు రాజయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షులు కోల సత్తయ్య గౌడ్, వెంకట్ గౌడ్, విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు నా రోజు మోహన్, పద్మశాలి మండల నాయకులు బడుగు సాయిలు, బడుగు రాజు ,టైలర్ శీను, మెడికల్ రాజు ,యాదవ సంఘం నాయకులు లంబ ఐలయ్య యాదవ్, చిరబోయిన పోచయ్య యాదవ్ ,రెడ్డి సంఘం నాయకులు జగన్మోహన్ రెడ్డి ,తిరుపతిరెడ్డి ,మున్నూరు కాపు సంఘం నాయకులు రవి మున్నూరు ,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు నవీన్ నాయి బ్రాహ్మణ ,ముదిరాజ్ మండల నాయకులు కునబోయిన లింగం ముదిరాజ్, పరుశురాం ముదిరాజ్, సిద్ధులు ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, శాలివాహన మండల నాయకులు కొలిపాక వీరస్వామి, డీలర్ల సంఘం నాయకులు కొంగ దుర్గ భవాని రమేష్, నాయకులు నరసింహులు రజక,ఎంఆర్పీఎస్ మండల నాయకులు నాగులపల్లి సంపత్ మాదిగ ,నాగులపల్లి కుమార్ మాదిగ, ముంగి శ్రీనివాస్ మాదిగ, పంగ ఎల్లయ్య మాదిగ, దేవలపల్లి యాదగిరి మాదిగ, లింగాల యాదగిరి మాదిగ, ముంగి దేవయ్య మాదిగ, చిలుక గోవర్ధన్ మాదిగ, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
హైదరాబాద్ జూలై 7 బాగు లింగంపల్లి ప్రజా గొంతుక డెస్క్.




తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ ఆక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు సోమవారం హైదరాబాద్ బాగు లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటి వరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన ఇంతవరకు చేయలేదని వెంటనే స్పష్టమైన ప్రకటన చేసి గుర్తింపు ప్రక్రియ జారీ చేస్తామని ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేకుంటే వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఉద్యమకారులు తమ సత్తా చూపిస్తారని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

జులై 7 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:






ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం సమీపంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమనికి ముఖ్యతిది గా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ అండ్ ఎమ్మెస్ పి మండల ఇంచార్జి పాల్గోని మాట్లాడుతు మాదిగలలో ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వలన తరతరాలుగ నష్టపోతున్నారని 1994 జులై 7 న ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్థాపించినారు 2000 సంవత్సరంలో వర్గీకరణ ను సాదించుకోవడం జరిగినది, 2000 నుండి 2004 నాలుగు సంవత్సరం వరకు 6000 వేల ఉద్యోగాలు రావడం జరిగినది అన్ని ఉద్యోగాలు మాదిగలకు రావడన్ని జిర్ణించు కోలేని మాలలు సుప్రీం కోర్టులో స్టే వేయించి నిలిపి వేయడం జరిగినది మళ్ళీ కృష్ణ మాదిగ ఉద్యమాన్ని ముందుకు నడపటం జరిగినది 2005 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ ను సా దించుకోవడం జరిగినది ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభం నుండి వర్గీకరణ అమలు అయినప్పటి వరకు ఎమ్మార్పీఎస్ ఉంద్యమంకు సహాయ సహకారాలు అందించిన అన్నిపార్టీల ప్రజా ప్రతినిధులను మరియు పత్రిక విలేకరులను శాలువాలతో సన్మానించి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, సోంపెల్లి అన్వేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టె శంకర్, గొల్లపల్లి అనిల్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, వివిధ పార్టీల నాయకులు బొడ్డు శోభ సోమయ్య, బొడ్డు కుమార్, బొడ్డు లెనిన్, గుర్రపు ప్రసాద్,మంద ఆరోగ్యం,నిమ్మ సుదర్శన్ రెడ్డి,రొండి రాజు, మాచర్ల రవి, మీడియా మిత్రులుబొడ్డు కరియప్ప, కొట్టె లెనిన్,పోలుమారి గోపాల్,గజ్జెల సుమన్, ఇమ్మడి కమలాకర్,ఈసంపల్లి రమేష్,కొట్టె శ్రీధర్, కర్ర రాజేశ్వర్ రెడ్డి, పోలుమారి ప్రపుల్, మక్కర మహేందర్,మోరపల్లి సంజీవ రెడ్డి, నక్క సుమన్,తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 9న క్యాతనపల్లి మున్సిపాలిటీలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ఇళ్లకు లాటరీ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

రామకృష్ణాపూర్ సోమవారం మున్సిపాలిటీలో నిర్మించిన 230 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ఈ నెల 9న లాటరీల పద్ధతిలో డ్రా తీయబడునని మందమరి తాసిల్దార్ పి సతీష్ కుమార్ శర్మ తెలిపారు బుధవారం ఉదయం 10:15 గంటలకు ఆర్డిఓ పర్యవేక్షణలో ఆర్ కే సి ఓ క్లబ్బులో కేవలం లబ్ధిదారులకు మాత్రమే అనుమతించబడునని తాసిల్దార్ జారీ చేసిన లిస్టు సంబంధిత ఆధార్ కార్డు పాన్ కార్డు తీసుకుని రాగలరని పేర్కొన్నారు

## నాచారం డివిజన్ కు 52 లక్షల నిధులతో అభివృద్ధి పనులు.. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ 7 జూన్ 2025 ప్రజాగొంతుక ప్రతినిధి



ఉప్పల్ నియోజకవర్గం లోని నాచారం డివిజన్ అభివృద్ధికి 52 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ రాఘవేంద్ర నగర్ లోని నాలుగు వీధుల్లో రాజీవ్ నగర్ లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఈరోజు ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభం చేయడం జరిగిందిఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర నగర్ లో నెలకొన్న మంచినీటి సమస్యను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని తదనంతరం సిమెంటు రోడ్లు కూడా వేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.చాలాకాలంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి స్థానిక కార్పొరేటర్ సాయిజెన్ శాంతికికు స్థానిక బస్తీవాసులు కృతజ్ఞతలు తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్ , భారాస నాయకులు కార్యకర్తలు శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు, రాజీవ్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది




## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ కి ఎంపికైన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:07

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు ఈనెల 6వ తారీఖున సూర్యాపేట గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణంలో జరిగిన అండర్ 18 బాస్కెట్బాల్ సెలక్షన్స్ యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన, జే సుప్లవి రాజ్, ఎస్కే రిజ్వానా, డి కరుణ, కే మహేష్, జహీరా, బి పూజ లు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లుగా సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పిఈటి కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈనెల 11 నుంచి 13వ తారీకు వరకు గద్వాల జిల్లా ఉత్తనూర్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్ళనున్నారని కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత, సిస్టర్ క్లారా, పిఈటి కిరణ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు
మేడిపల్లి మండలం 07 జూలై 2025 ప్రజా గొంతుక ప్రతినిధి





బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోడుప్పల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మైస గల శివ ప్రధాన కార్యదర్శి చిన్నగం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా వందన కార్యక్రమం నిర్వహించడం జరిగినది .అనంతరం ఎస్ సి వర్గీకరణ పోరాట సమితి నాయకుడు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాన గళ్ళ యాదగిరి పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఎస్సీ వర్గీకరణ ద్వారా అణగారిన వర్గాలకు న్యాయం జరగాలని పోరాటం చేసి సాధించారు . వికలాంగుల పింఛన్ విషయం గాని, చిన్నపిల్లల గుండ ఆపరేషన్ గురించి గానీ, సమస్య ఎక్కడున్నా స్పందించే గొప్ప మా ఉన్నత వ్యక్తి అని అన్నారు.ఈ సందర్భంగా మరొకసారి డాక్టర్ మందకృష్ణ మాదిగజన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమానికి విచ్చేసిన బస్తీ మేడ్చల్ జిల్లా షెడ్యూల్ కులాల పరిరక్షణ సమితి ఇంచార్జ్ మల్లెపాక శంకర్, కొండ శ్రీనివాస్ , బాలస్వామి, భుషి భగవంత్,పెద్దలు నత్తి మైసయ్య, దాన గళ్ళ ఎల్లమయ్య , చంటి కిషన్ , మైసగళ్ళ కుమార్ ,చీరాల నరసింహ , చీరాల జంగయ్య , మీసాల భాస్కర్ ,మీసాల యాదగిరి ,రాపోలు రామస్వామి, మీసాల కృష్ణ, చెంచాల నర్సింగరావు , రామగల్ల శంకరయ్య , చిన్నిగాళ్ల జానీ, రామగాళ్ల సంజీవ, చంటి శీను, ధన గళ్ళ బలరాం ,రాపోలు ఉపేందర్, కామగాళ్ల రవి , చీరాల లింగస్వామి, మైసగాళ్ల శ్రీకాంత్, చిన్నిగాళ్ల సంతోష్ , ఉప్పరి విజయ్ ,రామగాళ్ల చంటి, యాకయ్య, యాదగిరి, సి రమేష్, బొల్లం రాజు , చిన్నింగాల పరమేష్ కోశాధికారి దనగళ్ళ సురేష్ తదితరులు పాల్గొనడం జరిగినది

# ఎమ్మార్పీఎస్ 31వ, ఆవిర్భావ దినోత్సవం

## జెండావిష్కరణ విజయవంతం

గండీడ్ జులై 7 ప్రజా గొంతుక న్యూస్




మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది మంద కృష్ణ మాదిగ ప్రకాశం జిల్లా ఈదిమూడి గ్రామంలో1994 లో మొట్టమొదటిసారిగా దండోరా జండా ఆవిష్కరించి ఎస్సీలకు ఏ బి సి డి వర్గీకరణ జరగాలని ఎన్నో పోరాటాలు చేశారు. పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది వికలాంగులకు పెన్షన్ పెంచడం వంటి వాటిలో అమలు చేయించి ప్రత్యేక ముద్ర వేసుకోవడం జరిగింది మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ అమలు కావడం ప్రపంచమంతా హర్షించదగ్గ విషయం. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కామి వెంకట్ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఎం. ఆశన్న, మండల మాజీ ఎంపీపీ కొమీరే లక్ష్మయ్య,మాజీ జెడ్పిటిసి జంగల్ల వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ మండల టిఎమ్ఆర్పిఎస్ అధ్యక్షులు కొండాపూర్ దస్తయ్య, రంగారెడ్డి పల్లి మాజీ ఎంపిటిసి కుందేటి కిష్టయ్య, వెన్నచెడు మాజీ ఎంపిటిసి ఆశన్న గౌడ్, కొప్పుల శ్రీధర్, మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి జూలపల్లి వివేకానంద, మండల ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి బాగయపల్లి శంకర్, ఉపాధ్యక్షులు నాగరాజు, రాము రావణ్ ధర్మ, మన్సూర్ పల్లి తిరుపతయ్య, కొప్పుల సుదర్శన్, పిట్ల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కోట్యనాయక్, ఎమ్మార్పీఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కామి సంజీవ్, కర్రె బచ్చయ్య, అశోక్, గండీడ్ హస్నాబాద్ శ్రీనివాస్, వేపూరి కేశవులు, హస్నాబాద్ ఎల్లయ్య, నర్సింలు, అయ్యి శ్రీనివాస్, పెంటయ్య, కొప్పుల భీమయ్య, పెద్ద హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# -విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న...

జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం.- మండల న్యూ గీతాంజలి మరియు కాకతీయ మెమోరియల్ స్కూల్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. -బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యజోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 7 (ప్రజా గొంతుక):




నేడు జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో కలెక్టర్ గారికి బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో వినతిపత్రంను ఇవ్వడం జరిగింది.అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం తుంకుంట గ్రామ సమీపంలో విద్యార్థులతో వస్తున్న రెండు బస్సులు ఎదురెదురు రావడంతో రోడ్డు వెడల్పు లేకపోవడంతో డ్రైవర్ల ఓపిక లేని తనంతో తృటిలో తప్పిన ప్రమాదం.ఈ సందర్బంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ..నేడు అయిజా మండలంలోని తూముకుంటకు వెళ్లే మార్గంలో ప్రవేట్ స్కూల్ బస్సులు టక్కర్ కావడం అంటే దానికి కారణం డ్రైవర్ల నిర్లక్ష్యం యజమానుల నిర్లక్ష్యం.ఒకవేళ నేడు జరగరానిది ఏదైనా జరిగి పిల్లలకు ఆక్సిడెంట్ అయ్యి ఉంటే దీనికి బాధ్యత ఎవరు వహిస్తారు.?కేవలం వ్యాపా రంకోసమేబస్సులను ఊర్లోకి పంపి విద్యార్థులను గొర్రెల్లాగా దాంట్లో కుక్కుకొని తీసుకరావడం రావడం దుర్మార్గం.తక్షణమే ప్రవేట్ యజమానుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ప్రవేట్ బస్సులకు ఫిట్నెస్ లేదు, పర్మిట్ లేదు, ఇన్సూరెన్స్ లేదు, బస్సులో అద్దాలకు జాలిలు ఏర్పాటు లేదు.ఓవర్ స్పీడ్ తో వస్తుంటే కూడా అరికట్ట పరిస్థితి లేదు.సీట్లకు మించి విద్యార్థులను నిలబెట్టుకొని తీసుకొని వస్తున్నారు.దీన్ని అరికట్టాలని అధికారులకు ఫిర్యాదు చేస్తే కృష్ణవేణి స్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డి గుండా లాగా డ్రైవర్స్ ని పెట్టి విద్యార్థి సంఘాల పైకి దాడికి ప్రేరేపించడం అంటే ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలు ఎంత బరితెగిస్తున్నాయో ఈ జిల్లాలోని తల్లిదండ్రులు గమనిస్తున్నారని అన్నారు.జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్ల పైన మండల విద్యాధికారులు పర్యవేక్షణ చేయడం లేదు డిఇఓ పర్యవేక్షణ చేయడం లేదు.నిద్రావస్తాలో విద్యాధికారులు అధికమవుతున్న ప్రైవేట్ పాఠశాలల లీలలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం.ఇప్పటికే ఈ జిల్లాలో బుక్కల పేరుతో దుస్తుల పేరుతో ఫీజుల పేరుతో కోట్ల రూపాయల్ని దోచుక తింటూ భారీగా దోపిడీ అవినీతి కీ పాల్పడుతున్న ప్రైవేటు స్కూల్లో యజమాన్యం.స్కూళ్లలో సదుపాయాలు లేవు నాణ్యమైన విద్య లేదు విద్యార్హత లేని టీచర్లు, నాసిరకమైన విద్యను అందిస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని రక్త పీపాస లాగా తాగుతున్న ప్రైవేటు యాజమాన్య దోపిడిదారులు.ఎన్నిసార్లు అధికారులకు పై అధికారులకు విన్నవించిన కూడా చర్యలు తీసుకోకపోవడం మరి దేనికి సంకేతమో ఇవాళ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల కృష్ణ రెడ్డి,మహేష్, మహదేవ్, రంగస్వామి, నరసింహ, శీను తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు డీజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్)

## ద్వారా ఉద్యోగ అవకాశాలు...

- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 7 (ప్రజా గొంతుక):




జిల్లా నిరుద్యోగ యువత డీజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ సంస్థల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు ప్రైవేట్ కొలువులు పొందేలా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) యాప్ తీసుకొచ్చిందని తెలిపారు.ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేస్తుందని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులను ప్రైవేట్,కార్పొరేట్ సంస్థలతో లింక్ చేసేలా అధికారులు యాప్ అభివృద్ధి చేశారని తెలిపారు. ఆండ్రాయిడ్,యాపిల్ ఫోన్లలో ఈ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోవచ్చుని, స్మార్ట్ ఫోన్ సౌకర్యం లేనివాళు ,,హాస్టళ్లలో ఉండి చదువుకునే విద్యార్థులు %ఒఒఒ.ఎవవ్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ% ద్వారా రిజిస్టర్ అయ్యే అవకాశం కల్పించిందని తెలిపారు. కంపెనీ యజమానుల ద్వారా 8443 కు పైబడి ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, కంపెనీలలో ఫుల్ టైం, పార్ట్ టైమ్ మరియు వర్క్ ఫ్రం హోం వంటి అవకాశాలు కూడా పొందవచ్చునని తెలిపారు. కావున 15 సంవత్సరాల క న్నా ఎక్కువ వయసు గలవారు మరియు నైపుణ్యత కలిగిన నిరక్షరాస్యుల నుండి %వీ్రాష్ట్రఱశ్రీ.ౌష్ట్ర.ఱ%. విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. వికలాంగులతో సహా అన్ని సామాజిక వర్గాల అభ్యర్థులు ఇంటెన్షిప్, అప్రెంటిషిప్ పద్ధతిన నమోదు చేసుకోవడానికి అర్హులేనని, ఇతర వివరములకు 92814 23575, 23576,23577,23578,23579 నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నరసింగరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామలింగేశ్వర్ గౌడ్, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి అధికారి ప్రియాంక, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖాధికారి సక్రియ నాయక్, ఎల్ డి ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలి :

జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్,



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. నేటి వరకు వివిధ శాఖలలో అర్జీలు అపరిష్కృతంగా ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్నెపు ప్రభుకు భవన కార్మిక సంఘం జిల్లా పగ్గాలు

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో సమావేశం రాష్ట్ర నాయకుల సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక రంగా రెడ్డి జిల్లా బ్యూరో, జూలై 7 (ప్రజా గొంతుక):



రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ-%దీూజ%) అధ్యక్షుడిగా శంషాబాద్‌కు చెందిన అన్నెపు ప్రభు ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని ఏఆర్ దేవరాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రస్థాయి నాయకుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా %దీూజ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పళ్ల దేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు, ఇతర జిల్లా నేతలు,హాజరయ్యారు.అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం అన్నెపు ప్రభు మాట్లాడుతూ"భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా చూస్తాను. కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పని చేస్తాను. ఈ బాధ్యత నా మీద పెట్టినందుకు నాయకత్వానికి కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై7( ప్రజా గొంతుక):





జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇంటి స్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలం గుర్తించి ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు ముకుందరావు వెంకట్రావు వెంకటేష్ గౌడ్ నాగరాజు కే వెంకటేష్ జి వెంకటేష్ బలరాం తిరుమల్ కృష్ణ ధరూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ధరూర్ మండల కేంద్రంలో ఘనంగా

## 31 ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 7 (ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో 31వ ఆవిర్భా దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ నాయకుడు డివై రామన్న జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే ఎమ్మార్పీఎస్ ఎమ్మా వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ కి జన్మదిన వేడుకలా సందర్భంలో కేక్ కట్ చేసి స్వీట్ తో ఘనంగా చేయడం జరిగింది ఈ సందర్భంగా డివై రామన్న మాట్లాడుతూ 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మందితో ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు అన్న మందకృష్ణ మాదిగ చాలారోజుల నుంచి ఎన్నో ఉద్యమాలు గ్రామ గ్రామాల నుంచి మండలాలనుంచి ఉద్యమాలు ప్రారంభించి ఎమ్మార్పీఎస్ ప్రభుత్వాలపైన ఉద్యమాలు చేస్తూ గుండె జబ్బుల కోసం వికలాంగుల కోసం పేద ప్రజల పింఛన్ల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఏ కులమతాలు లేకుండా సుదీర్ఘమైన పోరాటం చేసిన శ్రీ మందకృష్ణ మాదిగ అన్న కి ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా గత 30 సంవత్సరాలు సుదీర్ఘమైన పోరాటం చేసి ఏ బి సి డి వర్గీకరణ సాధించిన శ్రీ మందకృష్ణ మాదిగ అన్నకి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన పిలుపుకు మనం లోబడి ఆయన చేపట్టిన ప్రతి ఉద్యమాలకు తన వెంట నడవాలని చెప్పడం జరిగింది మందకృష్ణ అన్నగారు వెంట నడవాలని తెలియజేయడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు దండోరా ఆంజనేయులు, డివై సత్యన్నా ,శీను ,పెద్దన్న పాంటన్న, తిక్కన్న, దేవదాసు,కర్రెన్నా ,ఆనందు, నరసింహులు ,గోవిందు, నాగన్న ,అశోక్, తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు

## రియంబర్స్మెంట్ విడుదల చేయాలి..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చు 18 నెలలు అవుతున్నప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి విద్యార్థులకు రావాల్సినటువంటి 8000 వేలకోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్ %ఉ% ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయకపోవడం వల్ల ఈరోజు రాష్ట్రంలో విద్యార్థులు యాజమాన్యాలు తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారు. మరోపక్క ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుకునేటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకుండా విద్యార్థుల దగ్గర నుండి బలవంతంగా ఫీజులను వసూలు చేస్తున్నటువంటి పరిస్థితులు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కనబడుతున్నాయి. కాబట్టి విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే కచ్చితంగా బలవంతంగా ఫీజులు కట్టి సర్టిఫికెట్లను తీసుకొచ్చుకునే పరిస్థితి ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడింది దీనివల్ల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సినటువంటి ఏదైతే పెండింగ్లో ఉన్న 8000 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో అనేకమైనటువంటి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్, నరేష్, అఖిల్, అభిలాష్, ఓంకార్, వినయ్, అభివర్ధన్, కావ్య, హోలియా, తదితరులు పాల్గొన్నారు

# ఇదేనా మీ రైతు మేలు?

కొత్తపేటలో కరెంట్ నిర్లక్ష్యంతో రైతు పంట నష్టం
కేశంపేట, జూలై 7 (ప్రజా గొంతుక):



రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో కరెంట్ సిబ్బంది నిర్లక్ష్యం రైతు ఆశ్రఫ్‌కు పెద్ద దెబ్బైంది. సోమవారం ఉదయం 9 గంటల నుండి కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో, ఆయన పొలాల్లో సాగు చేసిన వరి పంట మొలకలు రాక నష్టానికి గురైంది. "నీళ్లు ఇవ్వకపోతే మొలకలు రావు.. కరెంట్ లేక మేం ఎలా సాగు చెయ్యాలి?" అంటూ రైతు ఆశ్రఫ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఆరు నెలలుగా శ్రమించి వేసిన పంట మొదటినుంచే నీళ్లు అందక చనిపోయే దశకు చేరిందని వాపోయాడు. స్థానిక లైన్‌మన్, సిబ్బందికి సమాచారం ఇచ్చినా, "సాంకేతిక సమస్య ఉంది" అంటూ తేలిగ్గా తప్పించుకున్నారని చెప్పారు. అధికారులు స్పందించకపోవడం, జవాబుదారీగా,వ్యవహరించకపోవడంపై ఆశ్రఫ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్థానిక కరెంట్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి, నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చెవిని తొక్కాలని డిమాండ్ చేశారు. రైతును రక్షించాలంటే ఇలా నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు.

# సుంకిరెడ్డి ఆధ్వర్యంలో

## కంటి వెలుగు

కల్వకుర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల విశేష స్పందన
శస్త్ర చికిత్సలకు 30 మంది ఎంపికకల్వకుర్తి, జూలై 7 (ప్రజా గొంతుక):




కల్వకుర్తి పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం మూడో రోజు కూడా విజయవంతంగా కొనసాగింది. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శిబిరాన్ని పరిశీలించి ప్రజలకు సేవల గురించి వివరించారు. సోమవారం శిబిరానికి 700 మందికి పైగా హాజరయ్యారు. ఇందులో 550 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 350 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. 30 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక కాగా, రేపటి నుంచే సర్జరీలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల కంటి ఆరోగ్యాన్ని కాపాడడమే మా ముఖ్య లక్ష్యం. ప్రతి ఒక్కరు ఈ సేవలను వినియోగించుకోవాలి. ఎంపికైనవారికి పూర్తిగా ఉచితంగా చికిత్సలు చేస్తాం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీరాములు, యూసఫ్ బాబా, మల్లయ్య, గణేష్, శ్రీపతి, శేఖర్, రవి, యాదయ్య, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కర్ర సంజీవరెడ్డి

## జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకల్ల వీరేశం

ఓదెల మండలం ముద్దుబిడ్డ బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఓదెల మండలం కొలనూరు గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. వారు నిండు నూరేళ్ల అష్ట ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించిన గ్రామ ప్రజలు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో కొలనూరు మాజీ సర్పంచ్ కైరునిస తాజ్ బిజెపి సీనియర్ నాయకులు పుల్ల సదయ్య గౌడ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్,నాయకులు పరస కృష్ణమూర్తి, చిన్నల సుమన్, రెడ్డి శంకర్, కొత్త వెంకటరెడ్డి, ఎల్లారెడ్డి, గోపు మల్లారెడ్డి, రాజు, శీను, నవీన్, దిలీప్, హరీష్, బిజెపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోనిప్రభుత్వఆసుపత్రిలో

## మెరుగైన వైద్యం అందించాలి.

మాతా శిశువులకు న్యూట్రిషన్ కిట్ వెంటనే అందించాలి పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్.
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై:07




జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి. మాతా శిశు వులకు న్యూట్రిషన్ కిట్ వెంటనే అందించాలిప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్ని రకాల మందులు సరఫరా చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. సోమవారం రోజున నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ దావాఖానలో ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ దావాఖానలో మహిళలకు గర్భిణీ స్త్రీలకు ఐరన్ సిరపులు టాబ్లెట్లు ఇవ్వడం లేదని అన్నారు గతంలో కేసీఆర్ ప్రభుత్వం అందించిన మాత శిశు కిట్ న్యూట్రిషన్ కిట్ ఆపివేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. డాక్టర్లు సమయపాలన పాటించాలని కోరారు ప్రభుత్వ దావకాన నిర్మాణంలో ఉన్నందున అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి ఆటంకంగా ఉందని వెంటనే నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. తమ పరిశీలనలో ఆసుపత్రిలో బాత్రూములు వాష్రూములలో నల్లాలు బేసిన్లు అపరిశుభ్రంగా ఉన్నాయని రిపేర్ కు వచ్చినప్పటికీ చేయించడం లేదని అన్నారు. శానిటేషన్ విభాగం శుభ్రత పాటించాలని తెలిపారు. ప్రభుత్వ దావకానలో మెరుగైన వైద్యం జరుగుతుందని ప్రజలు విరివిగా సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు జిల్లాలో వచ్చిన సమస్యలన్నింటినీ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐద్వ జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ జిట్టా సరోజ జిల్లా ఆఫీసు బేరర్స్ తుమ్మల పద్మ భూతం అరుణ పాదూరి గోవర్ధన కౌసల్య జంజిరాల ఉమా తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ను

## సందర్శించిన.. కటారి రేవతి రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలల ఆవరణలో గల వంటశాల వంటలు తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల లలో విద్యా కమిటీ చైర్ పర్సన్ సబ్బురాజ కుమారి సతీష్ అధ్యక్షతన పలు అభివృద్ధి పనులు జరగడం సంతోషకరమన్నారు. రాజకుమారి సతీష్ ల ప్రోద్భలం తోనే ఈరోజు ఈ కొత్త పల్లి ప్రాథమిక విద్యాసంస్థల సందర్శనకు రావడం జరిగింది. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారి విధి నిర్వహణలో చక్కటి ప్రతిభను కనబరుస్తూ విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణతో పాటు విద్యను బోధించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ గురువులను ప్రశంసించారు. చైర్ పర్సన్ రాజకుమారి సతీష్ అభ్యర్థన మేరకు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులతో మాట్లాడి సహకారం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. పేరెంట్ కమిటీ విన్నపం ఇతర గ్రామాల నుండి వచ్చు విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కానీ గ్రామ పరిధిలో గల తెనుగువాడ ఎస్సీ కాలనీకి చెందిన విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం లేదు దక్షిణ మధ్య రైల్వే గేటు మూసివేయకముందు ఈ రహదారి ద్వారా విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలకు చేరుకునేవారు. కానీ ఇటీవల దక్షిణ మధ్య రైల్వే వారి ఉత్తర్వులు మేరకు ఆ గేటు మూసివేయడం ద్వారా రైల్వే వారి అండర్ బ్రిడ్జి కిందుగా పాఠశాలకు చేరుకునేసరికి సుమారుగా మూడు నాలుగు కిలోమీటర్ల దూరాన్ని భరించవలసి వస్తున్నది. దీనివలన తమ పిల్లలను పాఠశాలలో చేర్చడానికి పాఠశాల వదిలిపెట్టిన తర్వాత ఇంటికి తీసుకొని వచ్చు దానికి చాలా కష్టంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రవాణా సౌకర్యం ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో చేర్పించాలనుకుంటున్నారు ఇదే జరిగినట్టయితే ఈ పాఠశాలలో సగానికి పైగా విద్యార్థిని విద్యార్థులు తగ్గుతారని చైర్ పర్సన్ రాజకుమారి సతీష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. కలెక్టర్ కి మీ ద్వారా ఈసమస్యను తెలియజేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు కు పేరెంట్ కమిటీ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయనియులు యువ నాయకులు బాలసాని క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025



# చిన్నారిని ఆశీర్వదించిన ..ప్రేమ్ కుమార్ గౌడ్

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామలో.. యువకుడు కుంభం శ్రీశైలం యాదవ్ కుమారుని తొట్టెల ఫంక్షన్ కార్యక్రమానికి వచ్చి ఆశీర్వదించిన యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్. వట్టెల లింగం యాదవ్ , దశరత్ , కర్నేకోట నరేష్ , తదితరులు పాల్గొన్నారు




# జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

జులై 9న దేశవ్యాప్త0గా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గవర్నమెంట్ హాస్పటల్ సమ్మె పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ) నగర నాయకులు అంబేద్కర్ జగదీష్ మాట్లాడుతూ రెండు లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులను చేస్తామని హామీ ఇచ్చారు తప్ప హామీ అమలు కావటం లేదని కాంట్రాక్ట్ కార్మికులందరికీ రెగ్యులర్గా జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు భద్రత కల్పించాలని చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోసం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జులై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత అ సంఘటిత రంగంలో ఉన్నా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వంలు లేబర్ కోడ్ ని ఆమాలు చేస్తామని బాటంగా ప్రకటించి అమలు పూలుకుంటుంది తెలంగాణ ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మార్చింది.రాత్రి షిఫ్టులో మహిళలు పనిచేయాలని నిర్ణయించింది, దేశంలో అనేక రాష్ట్రాల్లో నాలుగు లేబర్ కూడా సాగుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠినంతన చేశారు. ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మికుల ఐక్యంగా ఉద్యమం చేయాలని వారు పిలుపును వ్వడం జరిగింది పాల్గొన్నారు. ఈ పోస్టర్ కరపత్రవిష్కరణలు టియుసిఐ నాయకులు సైదులు షబ్బీర్ రాధమ్మ భాను లలిత తదితరులు పాల్గొన్నారు.

# కత్ర సంజీవ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్లేట్ల పంపిణీ చేసిన.కందుల శ్రీనివాస్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కత్ర సంజీవ రెడ్డి జన్మదిన సంధర్భంగా సుల్తానాబాద్ రూరల్ మండలం గర్రెపల్లి గ్రామంలో పార్టీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్ లు పంపిణీ చేశారు, ఈసందర్భంగా మాట్లాడుతూ, వారు ఆయు ఆరోగ్యాలతో ఉంటూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్,ప్రబారి సామల రాజేంద్రప్రసాద్, కొమ్ము తిరుపతి యాదవ్,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్,మారం రమేష్, వడ్లకొండ శశివర్ధన్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, నల్లవేల్లి బాలకృష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట సౌభాగ్యం..

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ. పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి భూమి పూజ. డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో అంగడి బజార్ 13వ వార్డ్ లో బుక్క జావీద్ ఖాజాబీ నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఆనందం స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంకు అదేవిధంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ఋణపడి ఉంటామని నిరుపేద కుటుంబాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్,కడుమూరి రాంరెడ్డి, అయ్యిలగారి కృష్ణయ్య,ఎర్ర సత్యనారాయణ రెడ్డి,పిల్ల మైపాల్, రసీద్,రుక్కు,రఫి,పాషా,రఫి ఉన్నారు.



# పెనగడపలో ఘనంగా ముగిసిన మొహర్రం వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ జూలై 7/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామ పంచాయతీలో మొహర్రం పండుగ చివరి రోజు వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పీరీల ఊరేగింపు కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొహర్రం కమిటీ సభ్యులు ఈ ఊరేగింపును విజయవంతంగా నిర్వహించారు.ఈ చివరి రోజు కార్యక్రమంలో కమిటీ సభ్యులు అజ్గర్, రబ్బాని, సలీం, షబ్బీర్, మహమూద్, బషీర్, తాజు చురుకుగా పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో పీరీలను సంప్రదాయబద్ధంగా ఊరేగించారు. ఈ కార్యక్రమం మొహర్రం పండుగకు ముగింపు పలికింది. పెనగడప గ్రామంలో మొహర్రం వేడుకలు ప్రశాంతంగా, భక్తి పూర్వక వాతావరణంలో జరిగాయని గ్రామ పెద్దలు తెలిపారు.




# ఖిల్లా ఘన్పూర్‌లో టీఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా గొంతుక,ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

ఖిల్లా ఘన్పూర్ మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో.. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులుగా శివ,ఉపాధ్యక్షులుగా పుష్ప,కార్యదర్శిగా సాయి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లుగా శ్రీలత,శిరీషలను నియమించారు.అలాగే సాయి తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కమిటీ మెంబర్‌గా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ మరియు స్టేట్ జనరల్ సెక్రటరీ బెస్త యాదగిరి మాట్లాడుతూ:-విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసి,ని సన్మార్గంలో నడిపిస్తూ,వారి హక్కుల కోసం పోరాడేలా తయారు చేయడం %-% తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం తోకల శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి (డి కుమార్)



శివాజీ నగర్ గ్రామంలోఇందిరమ్మ ఇండ్లభూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి బోరగని కృష్ణ కి ప్రొసీడింగ్ కాపీని అందజేశారుఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావు మండల నాయకులు జంగిలి రవి మొక్కిడే లింగరావు సుఖినే శ్రీను గ్రామ పార్టీ అధ్యక్షులు బుసరి రామారావు రాజేశ్వ రాచారీ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుఖినే నాగరాజు కొలుగూరి సుమంత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండెకారి రజిత కాలే వాణి గ్రామ నాయకులు సుఖినే బాపూరావు యువరాజ్ తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండలోఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి తిమింగలం...

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా బ్యూరో:జులై: 07




నల్లగొండలో ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి తిమింగలం...సివిల్ సప్లై శాఖ సీజ్ చేసిన వాహనాలను వదిలేందుకు లక్ష రూపాయల డిమాండ్...70 వేలకు బేరం కుదుర్చుకున్న మిర్యాలగూడ డిప్యూటీ తహసిల్దార్...జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బాధితుడు...కలెక్టర్ సస్పెన్షన్ తో పరారీలో డిప్యూటీ తాసిల్దార్ జావీద్...డిప్యూటీ తాసిల్దార్ జావీద్ ను అరెస్టు చేసిన ఎసిబి అధికారులు...కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి ఏసీబీ అధికారులు...

# మందకృష్ణ మాదిగకు గిద్దె రాజేష్ జన్మదిన శుభాకాంక్షలు

హక్కుల కోసం పోరాడిన నాయకుడికి వికలాంగుల సంఘం ఘన నివాళి
షాద్ నగర్, జూలై 7 (ప్రజా గొంతుక):



పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను హైదరాబాద్‌లోని నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయాన్ని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ వెల్లడించారు.సోమవారం మునగాల మండలం బరాఖత్ గూడెంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,"మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా మాదిగ ఉపకులాలకు న్యాయం కోసం మూడు దశాబ్దాలుగా నిరంతరంగా పోరాడిన మందకృష్ణ మాదిగ జన్మదినం%ొ% పేదలకు, బలహీన వర్గాలకు, వికలాంగులకు ఒక పండుగలా ఉంటుంది," అన్నారు.అలాగే, ఆరోగ్యశ్రీ పథకానికి స్ఫూర్తిదాతగా నిలిచిన మందకృష్ణ మాదిగ... వికలాంగుల సమస్యల పట్ల గాఢమైన అనుభూతితో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఉద్యమాల్లో విజయ సాధించిన ఆయన, రాబోయే రోజుల్లో రాజకీయ రంగంలోనూ అగ్రస్థానం దక్కించుకోవాలంటూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు, నాయకులు సైదులు, వినయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన..

గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 7 (ప్రజా గొంతుక ):



స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి...బాసు హనుమంతన్నకు కేటీఆర్ సూచననేడు హైదరాబాద్ నందినగర్ లోని వారి నివాసం నందు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతునాయుడుమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో స్థానిక సంస్థలు ఎన్నికలకు పార్టీ నాయకులను సిద్ధం చేయాలని సూచించారు. అదేవి ధంగాని యోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి,ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి,స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# ఈ.పీ ఆపరేటర్లు, డ్రైవర్లకు భద్రత పై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ జులై 7/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్( ఎం వి టి సి )నందు ఈ.పీ ఆపరేటర్లు మరియు మోటార్ వెహికల్ డ్రైవర్లకు భద్రతపై రెండు రోజుల అవగాహన సదస్సు ప్రారంభమైంది. ఉపరితల గనులలో ప్రమాదాలు జరగకుండా భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి, అలాగే ఉత్పత్తి అయిన బొగ్గు రవాణాకు సంబంధించిన సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ (ఎస్ ఎం పి) ఆమలుపై అవగాహన కల్పించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మరియు జిఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, మైన్స్/ఉపరితల గనులలో ఈ.పీ ఆపరేటర్లు, మోటార్ వెహికల్ డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు, అలాగే బొగ్గు రవాణా చేస్తున్నప్పుడు స్పీడ్ లిమిట్ను తప్పకుండా పాటించాలని అన్నారు. వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకొని, ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆయన హాజరైన వారికి తెలియజేశారు.జిఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, మైన్స్ మరియు ఉపరితల గనుల ఆవరణంలో తిరిగే వాహనాలకు తప్పకుండా మెయింటెనెన్స్ వర్క్ చేయించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు, జిఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు, ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీ రమేష్, ఎస్.ఓ. టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (ఐఎస్ఓ) జీ.వీ.ఎం.ఎస్ విజయకుమార్, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం వెంకటేశ్వరరావు, ఎంవిటీసీ మేనేజర్ జి. లక్ష్మణ్, ఎంవిటీసీ ఆఫీసర్ కె. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు

జాగ్రత్తలు పాటించండి" - డా. లలిత కొత్తగూడెం ప్రజా గొంతుక న్యూస్,



జూలై 7/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సింగరేణి ప్రధాన ఆసుపత్రి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత సూచించారు. ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ప్రసంగించారు. వర్క్‌షాప్ డీజీఎం శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్లు శంకర్, అనిల్, ఉపేందర్ హాజరుకాగా, పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించారు.డాక్టర్ లలిత మాట్లాడుతూ, వర్షాకాలంలో విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు కలుషిత నీరు, కలుషిత ఆహారం, అపరిశుభ్ర వాతావరణం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వస్తాయని వివరించారు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహార పదార్థాలపై మూతలు ఉంచడం,చేతులు తరచుగా శుభ్రంగా కడుక్కోవడం. ,కాచి చల్లార్చిన నీటిని తాగడం.,పరిసరాల్లో నీరు నిలవకుండా చూసుకోవడం,పాత కూలర్లు, టైర్లు, కొబ్బరి చిప్పలు, వాడి పారేసిన వస్తువులలో వర్షపు నీరు చేరి దోమలు వృద్ధి చెందుతాయని, వాటిని ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. పందులు, ఇతర జంతువులు, ఈగలు, దోమలు విషజ్వరాల వ్యాప్తికి ప్రధాన వాహకాలుగా ఉంటాయని, వాటికి దూరంగా ఉండాలి. నిండైన వస్త్రాలు ధరించడం, దోమతెరలు వాడటం అలవర్చుకోవాలి.ఫ్రిజ్‌లలో మాంసాహారాన్ని నిల్వ చేయకూడదు.ఆహారాన్ని సరిగ్గా ఉడికించి తినాలి. అనారోగ్యం వస్తే సొంత వైద్యం చేసుకోకుండా వెంటనే డాక్టర్లను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. వ్యాధులు నయమయ్యేవరకు విశ్రాంతి తీసుకోవడం వల్ల ఇతరులకు వ్యాప్తి చెందకుండా ఉంటుంది.డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉపేందర్ బాబు మాట్లాడుతూ, సింగరేణి సీఅండ్ఎండీ శ్రీ బలరాం నాయక్ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ షాలెం రాజు ఆధ్వర్యంలో వాటిని అమలుపరుస్తున్నామని తెలిపారు. ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకొని కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు చాలా ప్రమాదకరమని, వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకుంటూ కార్మికులందరూ అప్రమత్తంగా ఉంటామని తెలిపారు. కార్మికుల పని స్థలాల వద్దకు వచ్చి వైద్యుల ద్వారా అవగాహన కల్పించేలా ఆదేశాలు ఇస్తూ, కార్మికుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీఅండ్ఎండీ శ్రీ బలరాం నాయక్‌కు, వాటిని కొత్తగూడెం ఏరియాలో అమలుపరుస్తూ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఏరియా జీఎం షాలెం రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి వీరయ్య, కరుణాకర్, రాజేందర్, సముద్రాల శ్రీనివాస్, శామ్యూల్ సుధాకర్, కిరణ్ కుమార్, అంకుష్, ఆరేల్లి కృష్ణ, సలిగంటి శ్రీనివాస్, బొజ్జ వెంకటస్వామి, బాబాదిన్, ఎనగంధుల వెంకటేశ్వర్లు, నరేందర్, టీఆర్ఎస్ రాజు, సత్యనారాయణ, వాసంతిక, ఉమస్పందన, రాజయ్యతో పాటు అన్ని సెక్షన్ల కార్మికులు, అప్రెంటిస్‌లు పాల్గొన్నారు.

# సర్వారం గ్రామంలో ఘనంగా పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినవేడుక

ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మార్పీఎస్ సర్వారం కమిటీ
ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



మాదిగ జాతి విముక్తి కోసం అన్ని రంగాలలో న్యాయబద్ధమైన రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూ విజయం సాధించిన పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆయన జన్మదిన వేడుకలు మరియుఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని సోమవారం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరంసర్వారం ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బరిగెల సతీష్ ఆధ్వర్యంలో సర్వారం గ్రామ ఎంపీ యుపిఎస్ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు ప్లేట్స్ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శిబరిగెల సతీష్, ఎమ్మార్పీఎస్ సర్వారం గ్రామ అధ్యక్షులుభీమపంగు రవీంద్ర,.బరిగెల మట్టపల్లి ప్రధాన కార్యదర్శి,.మాతంగి స్వామి దాస్ ఉపాధ్యక్షులు,భీమ పంగు జీవన్ కుమార్.ఉపాధ్యక్షులుబరిగెల పాపారావు సహాయ కార్యదర్శి, నందిగామ ప్రవీణ్ సహాయ కార్యదర్శి, భీమపంగు కిషోర్ కోశాధికారి,బరిగెల అజయ్ కోఆర్డినేటర్,భీమపంగు నరసింహ ఆర్గనైజర్,గోపాల దాస్ రాజేష్ సోషల్ మీడియా తదితరులు పాల్గొన్నారు...



## చిగిరింత నరసింహా రెడ్డి చేతుల మీదుగా

# వి.ఎస్.కేర్ హాస్పిటల్ ప్రారంభం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ ఎక్స్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వి.ఎస్.కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాస్పిటల్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పోరెడ్డి భాస్కర్ రెడ్డి,పెద్దబావి సుదర్శన్ రెడ్డి,గజ్జెల రాంచందర్,హాస్పిటల్ యాజమాన్యంలో డా.రామ్ ప్రదీప్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా మల్టీస్పెషాలిటీ సేవలపై సిబ్బంది అవగాహన కల్పించారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు హాస్పిటల్ అధికారి డా.రామ్ ప్రదీప్ సంకల్పం ప్రకటించారు.

# ప్రజావాణిలో వ్యవసాయ శాఖ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 07:



వ్యవసాయ అధికారులు ఎంఏఓ ఏఈవో పై డిఏఓ కు ఫిర్యాదు చేసిన రైతు జంగం సురేష్ సోమవారం రోజు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమంలో కలెక్టర్ గారి ఆధ్వర్యంలో శివంపేట మండల వ్యవసాయ అధికారులు ఎంఏఓ, ఏఈఓ ఫిర్యాదు చేసినా శివంపేట మండల కేంద్రానికి చెందిన అంబదాస్ సురేష్ సొంత పొలం చెంది శివారులో గల ఒక ఎకరా రెండు గుంటల వ్యవసాయ పొలం ఉన్నది యాసంగి రైతు భరోసా రానందున సోంపేట మండల వ్యవసాయ అధికారులు కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది వ్యవసాయ అధికారులు ఏఈఓ,ఎంఏఓ ఆదేశాల మేరకు నా యొక్క వ్యవసాయ భూమి వద్దకు వచ్చి వరి పంట ఏసినది చూసి వ్రాసుకుని నీకు వర్షాకాలం పంట రుణమాఫీ తప్పకుండా వస్తాదని హామీ ఇవ్వడం జరిగింది.వర్షాకాలం పంట రైతు భరోసా కూడా రాలేనందువల్ల మళ్లీ నేను వ్యవసాయ అధికారులు కలిస్తే ఎంక్వయిరీ చేసి పరిశీలిస్తాం మీరు పంట సాగు నమోదు చేసుకోనందున రైతు భరోసా రాలేదు అని చెప్పుతున్నారు వ్యవసాయ అధికారులే నా పొలం దగ్గరికి నేను తీసుకు వెళ్లడం జరిగింది వేసిన వరి పంటను చూశారు వేసిన పంటకు రుణమాఫీ రాలేదు. బీడు భూములకు రుణమాఫీ జరిగింది దీనిపై డిఏఓ స్పందించి ఎంఏఓ గారిని ఫోన్ ద్వారా సీరియస్ గా మాట్లాడడం జరిగింది ఆ రైతుకు మీ వల్ల తప్పు జరిగిందని మాట్లాడడం జరిగింది.

# ప్రజావాణి అర్జీలను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలి...

జిల్లా కలెక్టర్ బి.య%శీ%. సంతోష్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 7 (ప్రజా గొంతుక ):



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. నేటి వరకు వివిధ శాఖలలో అర్జీలు అపరిష్కృతంగా ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎద్దులగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాల పునరా ప్రారంభం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 7 ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మల్దకల్ మండలములో గత రెండు సంవత్సరములుగా మూతబడి ఉన్న ఎద్దులగూడెం ప్రాథమిక పాఠశాలను గ్రామస్తుల సహకారముతో నేడు జిల్లా సమన్వయ అధికారి అంపయ్య మండల విద్యాధికారి సురేష్ గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యం లో పునః ప్రారంభం చేయడము జరిగింది. నేడు 15 మంది విద్యార్థులు మరియు డిప్యూటేషన్ ఉపాధ్యాయుడు స్వామి పాఠశాలకు హాజరు కావడం జరిగింది.ఈ జిల్లా సమన్వయ అధికారి అంపయ్య గారు గౌరవ కలెక్టర్ గారి అదేశము లతో పాఠశాలను పునః ప్రారంభం చేయుచున్నందున గ్రామస్తులు అందరూ సహకరించి గ్రామ ములోని పాఠశాలకు విద్యార్థులను పంపి అన్ని విధములుగా సహకరించగలరని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో సి ఆర్ పి లు సీసీఓ విజయ్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025

# పని గంటలు పెంచుతూ విడుదల చేసిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలి..

మే డే స్ఫూర్తి కి విగాథం కల్పించే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి. మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ పని గంటలు పెంచుతూ విడుదల చేసిన 282 జీఓ ను వెంటనే రద్దు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వ పై పోరు తప్పదు.కార్మిక సంఘాల నాయకుల డిమాండ్.ప్రజాగొంతుక ప్రతినిది // (ఏలూరి, బాలకృష్ణ)



సిద్దిపేట అర్బన్:- ఎనిమిది గంటల పని నుండి 10 గంటలకు పెంచుతూ తెచ్చిన జీవో నెంబర్ 282 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల జిల్లా నాయకులు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి మంచే నర్సింహులు, హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఈదారి మల్లేశం లు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 5. 7.2025వ తేదీ నాడు జీవో నెంబర్ 282 తెస్తూ ఎనిమిది గంటల పనిని 10 గంటలకు వాణిజ్య సముదాయంలో కార్మికులు పనిచేయాలని సర్కులర్ జారీ చేయడం జరిగింది. అట్టి సర్కులర్ కాపీలను సిద్దిపేట జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 1886లో కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కావాలని పోరాటం చేసి ఎందరో ప్రాణ త్యాగం చేసిన ఫలితంగా వచ్చినటువంటి ఎనిమిది గంటల పని చట్టం నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుపరిచి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి 29 రకాల కార్మిక చట్టాలను రద్దుపరిచి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నాటి బానిస వ్యవస్థ ను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా మలిచేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తుంది అని అన్నారు. నాటి 29 రకాల చట్టాలను తిరిగి తీసుకురావడానికి ఒకవైపు కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె సిద్ధమవుతుంటే నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో పాలన నిర్వహిస్తున్నమని చెప్పి నేడు కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేసే విధంగా పని గంటల్లో మార్పు చేసి 8 గంటల నుండి 10 గంటల వరకు కార్మికులు పనిచేయాలని కోరుతూ 282వ జీవో నోటిఫికేషన్ ఇవ్వడం మోడీ విధానాలకు వత్తాసు పాలకడమే అని అన్నారు. నాడు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని మేడే స్ఫూర్తి కి విగాథం కలిగించే పద్ధతిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వ విధానం ఉందని అన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అనుబంధ కార్మిక యూనియన్ ఐ ఎన్ టి యు సి సమ్మెలో ఉండగానే మరోవైపు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైనటువంటి వైఖరి తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ద్వందనీతికి నిదర్శనం అని వారన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి ఎనిమిది గంటల పని నుండి పది గంటలకు పెంచేటువంటి జీవన వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం కన్నెర్ర చేసి పోరాటాలకు సన్నద్ధమవుతుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ జీవో కాపీ దగ్ధం చేసిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బెక్కంటి సంపత్, బి ఆర్ టి యు జిల్లా కార్యదర్శి బండారి నరసింహులు బి ఆర్ టి యు నాయకులు శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి శశిధర్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి ఆలేటి యాదగిరి డివైఎఫ్ఐ జిల్లా బాధ్యులు దాసరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు



## నాణ్యతతో రోడ్డు పనులు పూర్తిచేయాలని అధికారులకు సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలు

పెద్దమ్మ తాండ నుండి కొత్తూరు రోడ్డుపనులు పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని పెద్దమ్మ తాండ నుండి కొత్తూరు వరకు మంజూరైన రోడ్డుపనులను మాజీ మంత్రి,మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ రోజు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-గ్రామస్థులు భారీగా రాకపోకల కోసం ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నా రోడ్డుపై గుంతలు,దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా పనులను పూర్తిచేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మీర్పేట్ హనుమాన్ షెడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

మీర్పేట్ హనుమాన్ ఆలయానికి నూతన షెడ్డు %-% శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,తీగల కృష్ణారెడ్డి.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బురుజు హనుమాన్ దేవాలయం వద్ద నూతన షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి తో కలిసి మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుర ప్రముఖులు,మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పెంపుడు జంతువులకు టీకాలు తప్పనిసరి

ఏఎన్ఎం వి.మంగ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాజ్పేయి నగర్లోని మండల ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో వినాయక నగర్ యూపీహెచ్సీ ఏఎన్ఎం వి. మంగ మాట్లాడుతూ, "పెంపుడు జంతువులకు టీకాలు వేయించడం ద్వారా వాటి ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు" అని అన్నారు. వైద్య నిపుణులు, విద్యార్థులకు రేబిస్ వ్యాధి గురించి వివరించారు. మూడు నెలలు దాటిన కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామలింగారెడ్డి, ఏఎన్ఎం జగదాంబ, ఆశా వర్కర్లు సరిత, యాకలక్ష్మి, ఝాన్సీ, స్వరూప, జ్యోతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా కోలను రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

ప్రజా గొంతుక న్యూస్/కుత్బుల్లాపూర్ నియోజకవర్గం/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ /పెల్లి మెల్లి సురేష్ .

కుత్బుల్లాపూర్ నియోజవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువ నేత కొలను రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కుల్బులాపూర్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి చేతుల మీద ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు మరియు ఒకటి డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి నవీన్,రాఘవేందర్ రెడ్డి ,గొల్ల నర్సింలు,శ్రీధర్,బుగ్గారెడ్డి,పవన్, రామస్వామి, వంశీరెడ్డి ,అఖిల్ ,తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు.



## హార్వెస్టర్ స్పేర్ పార్ట్స్ కు కేరాఫ్ అడ్రస్ శ్రీ దుర్గ ఆగ్రోటెక్

శ్రీ దుర్గ ఆగ్రోటెక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
ప్రజా గొంతుక న్యూస్,( జులై 07)సూర్యాపేట:

హార్వేస్టర్స్ నడిపే రైతులకు దూరభారంతో పాటు ఆర్థికభారాన్ని తగ్గించేందుకై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గ ఆగ్రోటెక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు మామిడి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ సమీపంలో హైద్రాబాద్ సర్వీస్ రహదారి వెంట నుతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా ఆగ్రోటెక్ ను తమ తల్లిదండ్రులు మామిడి నాగయ్య పున్నమ్మలచే ప్రారంభింపజేసి మాట్లాడారు. లోయల్, కుబేట, గ్యామ్ కంపెనీలకు చెందిన హార్వేస్టర్ స్పేర్ పార్ట్సుకు తమ దుకాణం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుందన్నారు. హార్వేస్టర్లు నడిపే రైతులు చిన్న చిన్న వస్తువులకు దూర ప్రాంతాలైన చిట్యాల, చౌటుప్పల్, హైద్రాబాద్ వంటి ప్రాంతాలకు వెళుతున్నారని అన్నారు. వారికి దూరభారంతో పాటు ఆర్థికభారం తగ్గించి హార్వేస్టర్ రంగంలో ఐదేళ్ళ అనుభవంతో నాణ్యమైన వస్తువులను తాము అందించనున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లా ప్రజలు తమ సేవలను సద్వినియోగం చేసుకొని శ్రీ దుర్గా ఆగ్రోటెక్ను ఆధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంతగాని జానయ్య, సరళ, మండాది శ్రీనివాస్, జ్యోతి తదితరులు ఉన్నారు.

## జులై 14 నుంచి చేపట్టే ఆర్టిజన్ల సమ్మెను విజయవంతం చేయండి

ఆర్టీజన్ ల ఆత్మగౌరవం నిలపండి సూర్యాపేట జిల్లా కన్వీనర్ కొండ నకులుడు పిలుపు
టీవీ ఏసి జేఏసీ నిరవధిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ ప్రజా గొంతుక న్యూస్, (జులై 07)సూర్యాపేట:




జులై 14 నుంచి చేపట్టే ఆర్టిజన్ల సమ్మెను విజయవంతం చేయాలని టీవీ ఏసి జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు పిలుపునిచ్చారు. నిరవధిక సమ్మె గోడ పత్రికను టీవీ ఏసి జెఏసి సూర్యాపేట జిల్లా కోదాడ లో ఆవిష్కరించి మాట్లాడారు. యూనియన్ల కు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్ల కు అతీతంగా జూలై 14 వ తేదీ నుంచి సమ్మెలో పాల్గొని ఆర్టిజన్ ల ఆత్మగౌరవాన్ని నిలవాలని కోరారు. అలాగే ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని విమర్శించారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీ ఎస్ ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మ గౌరవనికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని పేర్కొంటూ జూలై 14 తేదీ నుండి విధులను బహిష్కరించి ముక్తకంఠంతో సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టిజన్ అనే ఒక ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచారని వాపోయారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తానని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారని ఇంతవరకు అతిగతి లేదని విమర్శించారు. ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేసి మా ఇంటిలో దీపం వెలిగిస్తారని లేనిపక్షంలో నిరవధిక సమ్మె ఎంత వరకైనా సిద్ధమే అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ పబ్బు మల్లయ్య వైస్ చైర్మన్ విడతల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్రు మునగాల సెక్షన్ లీడర్ బత్తిని రామారావు నడిగూడెం సెక్షన్ లీడర్ సాయి చందు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జులై 9న సమ్మెకి సర్వం సిద్ధం

కాంగ్రెస్ ప్రభుత్వం పని గంటలు పెంచుతూ జారీ చేసిన జీవో ని తక్షణమే రద్దు చేయాలి
టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్




కార్మిక చట్టాల పరిరక్షణకై కేంద్ర ప్రభుత్వంపై కార్మికుల సమ్మె దాడి ఈ పోరాటమని పరిశ్రమల యాజమాన్యం మీద కాదు ఈ నెల 9న జరిగే సమ్మెకు కార్మికులందరూ సహకరించవలసిందిగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల శీతల రోషపతి యాజమాన్యాన్ని కోరారు హుజూర్నగర్ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో రోషపతి మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులుగా గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు గానే ఉన్నారని వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం ప్రకటించినా పర్మినెంట్ చేయలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల పక్షాన ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులకు అండగా వాళ్ల లాభాల కోసం ఈ లేబర్ కోడ్ లు తీసుకురావడానికి 29 కార్మిక చట్టాల రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పు చేసి కార్మికులకు అన్యాయం చేయడం సరైనది కాదని రోషపతి అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించాలని లేకుంటే దీని పర్వశానం రేపు జరగబోయే ప్రతి ఎన్నికల్లో చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం పని గంటల పెంచుతూ జీవో ని సరైనది కాదని తక్షణమే రద్దు చేయాలని టిఎన్టిసి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి నిరసన వ్యక్తంచేసినారు కేంద్ర ప్రభుత్వం బాటలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని కార్మికుల శ్రమ దోపిడీ చేయడానికి కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నిస్తుందని ఆరోపించారు దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐ ఎన్ టి యు సి కూడా ఈ పోరాటంలో ఉన్నదని ఈ విషయం దృష్టిలో పెట్టుకొని తక్షణమే పని గంటలు పెంచిన జిఓ ని రద్దు చేయాలని లేకుంటే దీని పర్వశానం రాష్ట్రంలో తప్పనిసరిగా మీకు ఓటు ద్వారా స్థానిక ఎన్నికల్లో కార్మిక పౌరుషం చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి సి నాయకుడు గుండెబోయిన వెంకన్న యాదవ్ మున్సిపల్ వర్కర్ సీనియర్ అధ్యక్ష కార్యదర్శులు మెరుగ దుర్గారావు కష్టాల సైదులు రాం బాయ్ చంద్రకళ రాంబాబు శ్రీను రాయని గూడెం సైదులు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మెనోటీస్ అందించిన ఆశకార్యకర్తలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 7 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం రాజోలి మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధు బాబు గారికి ఈనెల తొమ్మిదవతారీఖు నాడు జరిగే దేశ వ్యాప్తిక సార్వత్రిక సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు చేస్తున్న సేవలు ప్రజలకు చాలా ఎనలేని సేవలు చేస్తున్నారని కారోణా టైంలో కూడా వ్యాధికి ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించారని అటువంటి వారికి పనికి తగ్గ పారితోషకం ఇవ్వడం లేదని వీరిని ప్రభుత్వం గుర్తించకపోవడం దుర దుష్ట కర్మణి అన్నారు. ఈ మండలంలోని కార్మికులు ఆశ కర్త్ కార్యకర్తలు అందరూ కలిసి 9వ తారీఖు నాడు శాంతినగర్ లో జరిగే సమ్మెకు అందరూ తరలిరావాలని అని అన్నారు సిఐటియు మండల కార్యదర్శి లక్ష్మన్న మరియు సిపిఎం పార్టీ సభ్యుడు కృష్ణ మరియు ఆశా కార్యకర్తలు సుజాత అనితమ్మ చాలామంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న డి ఏ లను పిఆర్సిలను విడుదల చేయాలి....టీ పి యు సి.. జిల్లా అధ్యక్షులు చల్లా తిరుపతిరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్మట//





నర్మెట్ట మండల కమిటీ %ూఖజ% ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు చేసి. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సంఘ సభ్యులందరూ కృషి చేయాలని, ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలన్నింటిని కూడా సమాజంలో ఉన్నటువంటి విద్యార్థులందరికీ అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల భివృద్ధికి పాటుపడాలని %ూఖూ% జిల్లా అధ్యక్షులు చల్లా తిరుపతి రెడ్డి అన్నారు.ఉపాధ్యాయులకు రావాల్సినటువంటి 5 పెండింగ్ డీఏలను మరియు పెండింగ్ లోఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని %ూ=జ% అమలు పరచాలని బదిలీలతోపాటు పదోన్నతులను వెంటనే చేపట్టాలని, నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచాలని జిల్లా కార్యదర్శి వంగ మల్లారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బత్తుల నరేందర్ మండల బాధ్యులు అంకం రాజకిరణ్ పగిడిపల్లి దామోదర్ పులగం అరుణ పాల్గొన్నారు.

# మాదిగలు ఐకమత్యంగాకలిసిపనిచేయాలి

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవి కుమార్ మాదిగ
ప్రజా గొంతుక న్యూస్, (జులై 07)సూర్యాపేట :




ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో గత 30 ఏళ్లుగా చేసిన పోరాటాలు ఉద్యమాలు, అమరుల త్యాగాల మూలంగా ఎబిసి వర్గీకరణ సాధించామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాదిగలకు ఏబీసీ వర్గీకరణ చేయడం హర్షణీయమని అన్నారు. ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఏ బి సి వర్గీకరణ ద్వారా రాజకీయంగా,ఉద్యోగ పరంగా, విద్యాపరంగా జనాభా ప్రాతిపదికను మాదిగలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. 30 ఏళ్ల పోరాటంలో మాదిగలు అనేక రకాలుగా ఉద్యమాలు చేశారని, అందరూ ఐకమత్యంతో కలిసి పోరాటం చేయడం ద్వారానే ఏబీసీ వర్గీకరణ సాధించడం జరిగిందని ఇలాగే భవిష్యత్తులో కూడా అందరూ ఐక్యంగా ఉండి మాదిగల హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా జెండా పండుగను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ,నియోజకవర్గం ఇంఛార్జ్ చింత సైదులు మాదిగ, మొండికత్తి లింగయ్య మాదిగ, బొడ్ల పరశురాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు మాదిగ, గుడిపూరి ఉపేందర్ మాదిగ, పడిదల శ్రవణ్ మాదిగ, వెంకటేష్ మాదిగ, బొజ్జ నాని మాదిగ, వల్దాసు సాయి మాదిగ, శాగంటి మురారి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ గుడికి ఆరు గుంటల భూమి విరాళం

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 07:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చండి గ్రామంలోని పోచమ్మ గుడి ప్రాంగణానికి చండీ వాస్తవ్యులు పుల్లగుర్ల వెంకట్ రెడ్డి తండ్రి బక్కారెడ్డి, గ్రామస్తులు గుడి వద్ద స్థలం కొరతగా ఉందని అడగగానే పెద్ద మనస్సు ఆరు గుంటల భూమిని విరాళంగా ఇవ్వడం జరిగింది. ఇచ్చిన భూమిని చేదును చేస్తున్న గ్రామస్తులు, మరియు భూ స్థల దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చివరి ఆయకట్టు వరకు నీటి అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 7 (ప్రజా గొంతుక ):



గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం పరిధిలో ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడి కాలువ కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమ్మ తల్లి కి పూజలు నిర్వహించి నీటి విడుదల చేయడం చేశారు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ర్యాలంపాడు రిజర్వాయర్ పంప్ హౌస్ ను ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని అందజేశారు.రైతులు సమన్వయంతో నీటిని వృధా చేయకుండా వినియోగించు కోవాలి అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో రైతులకు వ్యవసాయానికి అన్నివిధాలుగా అండగా ఉంటూ రైతు భరోసా, రైతు రుణమాఫీ, చేయడం వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది అదేవిధంగా రైతులు పండించిన పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు విధంగా వరి కొనుగోలు కేంద్రాలను చేయడం జరిగినది. ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధం కావడం జరుగుతుంది కావున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు గాని ఈ సంవత్సరం నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు ప్రతి సన్నకారు రైతులకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డి.ఆర్ విజయ్, డి.వై రామన్న, శ్రీరాములు, రాముడు, విజయ్ రెడ్డి, సంగాల నర్సింహులు, తిమ్మప్ప, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025



# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

**బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ జిల్లా ఇంఛార్జీ డి, విజయరామరాజు**
**నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా ను విజయవంతం చేయండి**

ప్రజా గొంతుక న్యూస్, (జులై 07)సూర్యాపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ జిల్లా ఇంఛార్జీ డి, విజయరామరాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం లో రైతు బజార్ వద్ద బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకుల తో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైబడి బాటకు విద్యార్థులు రావాలంటే ఉచిత బస్సు సౌకర్యం" ప్రభుత్వ పాఠశాలల అన్నింటికీఆర్టీసీ బస్సు లను కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ జిల్లా నాయకులు సైదులు, నాగేంద్రబాబు, ఉపేందర్, గరిడేపల్లి మండలం నాయకులు డేవిడ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు




# పీడిత బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడేదే ఎమ్మార్పీఎస్ జెండా

ప్రజా గొంతుక /గంగారం:మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతిని సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ గంగారం మండల ఇన్చార్జి ఎంఎస్పి మహబూబాద్ జిల్లా తీగల ప్రేమ్ సాగర్ మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జండా ఎగరవేసి మాట్లాడుతూ తడిత, పీడిత, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి , వికలాంగుల, ఆత్మబంధువు వృద్ధుల, పెద్దకొడుకు వితంతువుల,తోబుట్టువు మాదిగ జాతి ఆరాధ్య దైవం, మాదిగ జాతికి పద్మశ్రీ పురస్కారం అందించిన ఎస్సి, రిజర్వేషన్ల సమాన పంపిణీ పితామహుడు అభినవ్ అంబెడ్కర్ పద్మశ్రీ మందకృష్ణమాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గంగారం మండల బడుగు బలహీన వర్గాల నాయకులు భారత దేశ చరిత్రలో 31 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాటం తెలుగు నేల మీద ఈదుములోడిలో పుట్టింది. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించింది31 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్

# సునీతబాయికు అఖిల భారత క్షత్రియ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా బాధ్యత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అఖిల భారత క్షత్రియ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షురాలుగా నల్లమల ప్రాంతానికి చెందిన సునీతబాయి నియమితులయ్యారు. ఈ మేరకు మహాసభ అధిష్ఠానం అధికారిక నియామక పత్రాన్ని విడుదల చేసింది.సునీతబాయి నేడు అంజనీమాత సేవా సమితి అధ్యక్షురాలిగా వ్యవహరిస్తూ, నల్లమల ప్రాంతంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. సేవా రంగంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా వల్లూరు ఫౌండేషన్ నుండి 'బంగారు నంది' అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "బడుగు వర్గానికి చెందిన రాజపుత్ర బిడ్డనైన నేను, సామాజికంగా,రాజకీయంగా వెనుకబడిన రాజపుత్రుల ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం కృషి చేస్తాను" అని అన్నారు. అలాగే తనకు ఈ అవకాశం కల్పించిన మహాసభ జాతీయ అధ్యక్షుడు రాజా మనవేంద్ర సింగ్, మహిళా అధ్యక్షురాలు ఇందు తోమర్, రాష్ట్ర నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సునీతబాయి నియామకాన్ని అచ్చంపేట నియోజకవర్గంలో రాజపుత్ర సంఘం సభ్యులు హర్షంగా స్వాగతించారు. ఆమె నాయకత్వంలో రాజపుత్ర సమాజానికి కొత్త ఉత్సాహం లభించనున్నదని వారు అభిప్రాయపడ్డారు.



# ఎక్స్పైర్ లేని తినుబండారాలను విక్రయిస్తున్న బేకిరి



ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్ జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్లో గల బేక్స్ లో తిను బండారాల పై ఎలాంటి తయారీ, ఎక్స్పైర్ తేదీలు లేని తినుబండారలను విక్రయిస్తూన్న బేకరీ పై చర్యలు తీసుకోవాలి.సోమవారం రోజున తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ జమ్మికుంట పట్టణానికి రోజు వేలాదిమంది విద్యార్థులు, వివిధ రకాల ప్రజలు పనుల నిమిత్తం వస్తూ ఉంటారు. స్నాక్స్ రూపకంగా ఆకలి తీర్చుకునేందుకు బేకరీ కి వెళ్తే తినుబండారాలపై ఎలాంటి తయారు చేసిన తేదీ ఎక్స్పైర్ అయ్యే తేదీలు లేకుండా అమ్ముతున్నారని అన్నారు.ఇలాంటి అమ్మకాల వల్ల పేద ప్రజలు,విద్యార్థుల ఆరోగ్యాలు, రోగల బారినపడుతున్నరు అలాగే ఆసుపత్రిలో పాలవుతారని అన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్థానిక ఎమ్మార్వో మరియు ఫుడ్ ఇన్స్పెక్టర్ స్పందించి, తనిఖీలు నిర్వహించి నాణ్యతలేని తినుబండారా లు అమ్మే, బేకరీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు శిక్ష.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి జమ్మికుంట / రాజు యాదవ్
తాగుడుకు డబ్బులు ఇవ్వాలని మార్కెట్లో మటన్ షాపుల వారిని బెదిరిస్తూ డబ్బులు ఇవ్వటం లేదని ఒకరిపై కత్తితో దాడి చేసి గాయపరిచిన నేరంలో నిందితుడు గుండేటి సన్నీ షాన్ (37) కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ కరీంనగర్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ ఆర్ శ్రీలేఖ సోమవారం తీర్పునిచ్చారు. ప్రా సిక్యూషన్ కథనం ప్రకారం పట్టణంలోని రైతు బజార్ లో నివాసముంటున్న గుండేటి సన్నిషాన్ తాగుడుకు బానిసై రాజీవ్ నగర్ లోని బీట్ మార్కెట్లో కి ప్రతిరోజు మద్యం తాగి వచ్చి షాపుల వారిని తిడుతూ బెదిరిస్తూ తాగుడుకు డబ్బులు అడిగేవాడు. తాను అడిగిన డబ్బులు ఇవ్వలేదని కోపంతో 2024 జూన్ 8 న మధ్యాన్నం ఒక షాప్ యజమాని లింగంపల్లి ఎల్లయ్య (58) పై దాడి చేసి కత్తితో గాయపరిచాడు. ఈ సంఘటనపై కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు సన్నీ షాన్ పై హత్యాయత్నం కేసు నమోదు చేయగా అప్పటి సీఐ సరిలాల్ దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను పీసీ సర్వర్ కోర్టులో ప్రవేశపెట్టగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి విచారించారు. సాక్షాధారాలు పరిశీలించిన జడ్జి శ్రీలేఖ నిందితుడు సన్నీ షాన్ కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు

# ఘనంగా ఎంఆర్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై::07పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ఎంఆర్పీఎస్ ఆవిర్భవించి నేటికీ 31 సంవత్సరాల సందర్భంగా, గౌరవనీయులు మంద కృష్ణ మాదిగ గారి పుట్టినరోజు సందర్భంగా ధూళిమిట్ట మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి నాచగోని పద్మ వెంకట్ గౌడ్ గారు మాదిగ జాతి ఆత్మగౌరవ పతాకాన్ని ఎగరవేశారు.అనంతరం కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సిద్దిపేట జిల్లా సీనియర్ నాయకులు సుందరగిరి భాస్కర్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ మాదిగ ఉప కులాలు సామాజికంగా ,ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా వెనుకబాటుతనాన్ని ఆనాడు గౌరవనీయులు మందకృష్ణ మాదిగ గారు క్షుణ్ణంగా పరిశీలన చేసి మాదిగ మాదిగ ఉపకులాలు ఆత్మగౌరవంతో జీవించాలన్న ఆర్థికంగా ,రాజకీయంగా, విద్యాపరంగా ఉద్యోగపరంగా, నాయకత్వపరంగా సమానత్వము పొందాలంటే దానికి ఏకైక మార్గము ఏబిసిడి వర్గీకరణ అని దృఢంగా విశ్వసించి ఆనాటి ఆంధ్రప్రదేశ్ నేటి తెలంగాణ రాష్ట్రాలలో ఈ దేశంలో ఉండబడే కలిసి వచ్చిన అన్ని రాష్ట్రాలలో విస్తృతంగా పర్యటించి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధన ఉద్యమంలో మడమ తిప్పకుండా వెనుతిరగకుండా మాదిగ మాదిగ ఉపకులాలను ఏకీభవించుకుని నాటి నుండి నేటి వరకు సుదీర్ఘమైన ఉద్యమ పోరాట ఫలితం పోయిన సంవత్సరము ఆగస్టు ఒకటో తారీకు 2024 సంవత్సరంలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు చంద్ర చూడు గారి నేతృత్వంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి మనందరికీ తెలిసిందే ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీమతి పద్మ లక్ష్మణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నా రోజు విజయకుమార్, మాజీ ఉపసర్పంచులు తుజాలపురం కనకయ్య, మాజీ వార్డు సభ్యులు తాళ్లపల్లి కనకయ్య, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ ,వికలాంగుల నాయకులు పోతరాజు రాజయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షులు కోల సత్తయ్య గౌడ్, వెంకట్ గౌడ్, విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు నా రోజు మోహన్, పద్మశాలి మండల నాయకులు బడుగు సాయిలు, బడుగు రాజు ,టైలర్ శీను, మెడికల్ రాజు ,యాదవ సంఘం నాయకులు లంబ ఐలయ్య యాదవ్, చిరబోయిన పోచయ్య యాదవ్ ,రెడ్డి సంఘం నాయకులు జగన్మోహన్ రెడ్డి ,తిరుపతిరెడ్డి ,మున్నూరు కాపు సంఘం నాయకులు రవి మున్నూరు ,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు నవీన్ నాయి బ్రాహ్మణ ,ముదిరాజ్ మండల నాయకులు కునబోయిన లింగం ముదిరాజ్, పరుశురాం ముదిరాజ్, సిద్దులు ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, శాలివాహన మండల నాయకులు కొలిపాక వీరస్వామి, డీలర్ల సంఘం నాయకులు కొంగ దుర్గ భవాని రమేష్, నాయకులు నరసింహులు రజక,ఎంఆర్పీఎస్ మండల నాయకులు నాగులపల్లి సంపత్ మాదిగ ,నాగులపల్లి కుమార్ మాదిగ, ముంగి శ్రీనివాస్ మాదిగ, పంగ ఎల్లయ్య మాదిగ, దేవలపల్లి యాదగిరి మాదిగ, లింగాల యాదగిరి మాదిగ, ముంగి దేవయ్య మాదిగ, చిలుక గోవర్ధన్ మాదిగ, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లలకు నగదు జమ చేయాలని జూలై 21న చలో కలెక్టరేట్

## లెల్లెల బాలకృష్ణ టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర కార్యదర్శి పిలుపు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్
మంచిర్యాల సోమవారం చార్వాక హాస్పటల్లో మత్స్యకారుల జిల్లా సదస్సు తుమ్మ రేణుక అధ్యక్షతన జరిగినది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన లేల్లాల బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి మత్స్య సొసైటీ జల వనరులకు సరిపడెంతా ఉచిత చేప/రొయ్య పిల్లలను మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని జూలై 21 వేలాదిగా మత్స్యకారులు ఆందోళనలో పాల్గొనాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం పిలుపునిచ్చారు.వర్షాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఉచిత చేప రొయ్య పిల్లల విషయంలో నిర్దిష్టమైన ప్రకటన చేయకపోవడం రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎలాంటి టెండర్లు లేకుండా మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం ఎన్ సి డి సి ఎన్ ఎఫ్ డి బి నిధులను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ మత్స్యకారులంతా జూలై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారుసంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో 5 ఎకరాల స్థలం 20 కోట్ల రూపాయలతో ఆధునాతన మైన సౌకర్యాలతో హోల్ సేల్ చేపల మార్కెట్ నిర్మించి వేలాది మంది మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని, జిల్లా కేంద్రంలో మత్స్యకారులకు ఎకరం స్థలం, రెండు కోట్లు కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, చెరువులు కుంటలు కబ్జాల నుంచి కాపాడి మత్స్యకారుల వృత్తి లక్షణ,ఉపాధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి జూలై 21న జరిగే మత్స్యకారుల చలో కలెక్టరేట్లో వేలాదిమంది మత్స్యకారులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సంకె రవి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, ఎర్రోళ్ల రాజేష్, జనవరి నారాయణ, బోడంకి మహేష్, కంపల చంద్రయ్య, పిట్టల దశరథం, మంచర్ల రాజేందర్, గగ్గూరి రాజన్న, జిల్లాల శ్రీనివాస్, బోగుట వెంకటేష్, నాగుల మహేష్, పానెం రాజన్న, డోకే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## శస్త్రచికిత్స అనంతరం ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బీజేపీ నేతలు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు మాట్లాడుతూ...ఇటీవల కాలి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి,మాజీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి,మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,బీజేపీ సీనియర్ నాయకులు గంగాపురం అమరేందర్ రెడ్డి మరియు జిల్లా దిశ కమిటీ సభ్యుడు అంబోజి శ్రీనివాస్ లు ఎంపీ ని పరామర్శించారు.




## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు..

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి /రాజు యాదవ్ హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31 వ వార్షికోత్సవం సందర్భంగా, బోయిని సమ్మయ్య మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిని సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మరియు మహా కల ప్రదర్శన నిర్వాహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ హాజరయ్యారు. తదనంతరం పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నారు. కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి యం.ఆర్.పి.ఎస్. చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు అంబాల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ కోరపల్లి గిరవేన ఓదెలు, వెంకటేశ్వర్ల పల్లి ఉపసర్పంచ్ పోల్సాని శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ బండారి రాజకుమార్, బుడగ జంగం జిల్లా నాయకులు రేపెల్లి వెంకటేష్, నేతకాని సంఘం నాయకులు కొండు బిక్షపతి, హమాలి సంఘం నాయకులు బండారి శ్రీధర్ , బిజెపి నాయకులు రెంటాల మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘం కొత్తగట్టు సంపత్ , మైనాటి నాయకుడు ఎండి రహీం, యాదవ సంఘం అధ్యక్షులు గిరవేన సతీష్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని అంకుస్ మాట్ల సంజీవ్ కుమార్, నాగిళ్ల ఓంకార్, గాజుల అర్జున్, పుల్లూరి రాజు, అన్ని సంఘాల నాయకులు మరియు అన్ని పార్టీ లా నాయకులు పాల్గొన్నారు.




## ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది. అప్పటి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీసుకున్న ప్రత్యేక మద్దతుతో, రైతులకు ఎకరా నష్టానికి ఒక గుంట భూమి చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆ విజ్ఞప్తిని అంగీకరించిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు పంపిణీ చేశారు.ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించబడుతున్న సందర్భంలో, కందుకూరు మండల టీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం పొందిన కవిత



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు గుండేటి ఐలయ్య కుటుంబానికి చెందిన గుండేటి వెంకటేష్ సతీమణి అయిన కవిత, కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో భాగంగాకాకతీయ యూనివర్సిటీ ప్రధాన ప్రాంగణంలో పీజీ మనోవిజ్ఞాన శాస్త్రం – సైకాలజీ చదివి యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ పొంది, సోమవారం రోజున రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకం, ప్రశంస పత్రాన్ని పొందారు. జిల్లాలో సైకాలజీ విభాగంలో బంగారు పతకం పొందిన మొదటి మహిళ కావడం, గ్రామీణ ప్రాంతంకి చెందిన కవిత తల్లిదండ్రుల,అన్నయ్య ప్రోత్సాహకం తన విద్యాభ్యాసంలో అనిర్వచనీ యమైనదని, నేటికీ తన రంగంలో తాను రాణించడానికి భర్త గుండేటి వెంకటేష్, అన్నయ్య కర్ణాకర్ ప్రోత్సాహం అత్యంత కీలకమని ఈ సందర్భంగా కవిత పేర్కొన్నారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు




ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ న గర్ పట్టణంలోని ఎన్ఎస్పి జీప్సీ అనాథ ఆశ్రమం నందు కె ఎస్ ఆర్ ఫౌండేషన్ మరియు దిల్ యువసేన ఆధ్వర్యంలో దళిత నాయకుడు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు సందర్భంగా అనాథ పిల్లలకు బిర్యానీ ప్యాకెట్లు, ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం కె ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కస్తాల దిల్ మాట్లాడుతూ"పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దళితుల హక్కుల కోసం చేసిన పోరాటం శతాబ్దాల పాటు నిలిచే మార్గదర్శకమని ఆయన సేవా స్ఫూర్తిని అనుసరించి సోమవారం చిన్నారులకు సహాయపడటం ద్వారా తమకు ఆనందంగా ఉందన్నారు. సమాజంలో సేవా మనసుతో జీవించడం ఒక్క మనిషికి గౌరవమే కాదు సమాజానికి ఆశయమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్, మీసాల వీరబాబు,పల్లె క్రాంతి గోపాల్ దాస్ కిరణ్, చింతిరాల సాయి, నవీన్ పాముల పండు, జాషువా, చంటి, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## బోనాల మహెూత్సవానికి ఆహ్వాన పత్రిక అందుకున్న కిచ్చన్న లక్ష్మారెడ్డి,భాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంరామకృష్ణపురం డివిజన్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయంలో ఈ నెల 20-07-2025 నుండి 03-08-2025 వరకు జరిగే బోనాల మహెూత్సవం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డిమరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ కి అందజేశారు.ఈ సందర్భంగా ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేంద్ర కుమార్ (సురేష్),డైరెక్టర్ సందీప్,ఆలయ కార్యనిర్వాహకులు మురళీ కృష్ణ,జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ గౌడ్,కే.మహిందర్ గౌడ్ తదితర కార్యకర్తలు హాజరై ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

## అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ ఏ భాస్కర్ జిల్లా అటవీ అధికారి శివ ఆశిష్ సింగ్ బెల్లంపల్లి జైపూర్ ఏసీపీ లు రవికుమార్ వెంకటేశ్వర్లు తాసిల్దార్లు అటవీ రేంజ్ అధికారులతో సమావేశం నిర్వహించినారు అటవీ భూముల ఆక్రమణ పోలీసులు రెవెన్యూ టాస్క్ ఫోర్స్ టీములను ఏర్పాటు చేయడమైనదని అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూములను ఆక్రములకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆక్రములకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని తెలిపారు ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## శంషాబాద్ అభివృద్ధే లక్ష్యం

పాలమాకులలో రూ.2 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, జూలై 7 (ప్రజా గొంతుక):

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. సోమవారం శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామంలో రూ.2 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ..."ప్రజలకు మెరుగైన వసతులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా నేరుగా తెలియజేస్తే వెంటనే స్పందించి పరిష్కరిస్తాం" అని హామీ ఇచ్చారు.రైతులకు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పలు మేలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్వి రాజ్, సీనియర్ నాయకుడు చంద్రారెడ్డి, శ్రావణ్ గౌడ్, ఉమ్లు నాయక్, గుడాల కృష్ణ, రవి నాయక్, శ్రీనివాస్ యాదవ్, సతీష్ యాదవ్, కోటేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఫక్రుద్దీన్, ఆనంద్, మల్చలం లింగమయ్య, పొగాకు మల్లేష్, సిద్ధు, తహసీల్దార్ రవీందర్ దత్తు, ఎంపీడీవో ముని తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రులను అదనపు కట్నం కోసం

పోలీసుల వద్ద న్యాయం జరగలేదని ఆర్డీవో కి ఫిర్యాదు చేసిన కోలనాగమ్మ. హుజూర్ నగర్ ఆర్డీఓ వద్దయినా తల్లిదండ్రులకు న్యాయం జరిగేనా? ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్




సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలో అదనపు కట్నం కోసం,తల్లితండ్రులను వేదిస్తున్న కూతురుపై హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు కు కోలనాగమ్మ-వెంకన్న సోమవారం ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు ముగ్గురు సంతానంలో పెద్ద కూతురు అయిన నక్క సొమ్మేశ్వరిని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన నక్క రమేష్ తండ్రి వెంకటయ్య కు ఇచ్చి 10 సంవత్సరాలు క్రితం వివాహం జరిపించామని తనకు కట్నం క్రింది 30 కుంటల భూమిని బంగారం,నగదు కట్నం కింద ఇచ్చానని సోమేశ్వరికి పెండ్లి జరిగిన 5 సంవత్సరాల తర్వాత,సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం వచ్చిందని అప్పటి నుండి తనకు అదనంగా 1 ఎకరం భూమి,డబ్బులు కావాలని, ఒత్తిడి చేస్తుంటే తాము అంగీకరించలేదన్నారు. తమకు ఇంకా ఇద్దరు పిల్లలు ఉన్నారని భర్త వెంకన్న ఆరోగ్యం బాగాలేదని కుటుంబ పోషణ భారంగా ఉందని తాము ఇవ్వలేమని కూతురిని వేడుకున్నా కూతురు సోమేశ్వరి వినకుండా,తన అత్తవారి ఇంటివాళ్ళను తీసుకు వచ్చి, పొలాన్ని అక్రమంగా చేసుకోవడం, బెదిరించడం, కొట్టడం చేస్తున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు పోలీస్ కావడంతో, సంగారెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా, సూర్యాపేట జిల్లా ఎస్పీకి కోదాడ డిఎస్పి కి గరిడేపల్లి ఎస్సైలకు ఫిర్యాదు చేసిన కేసు నమోదు కాకుండా చేయడం, తండ్రికి పెన్షన్ కూడా రాకుండా ఆపిందని కష్టపడి చదివిస్తే, ఉద్యోగం వచ్చిన తర్వాత తల్లితండ్రులుకు ఆసరాగా ఉండవలసిన కూతురే, అదనపు కట్నం కోసం తల్లితండ్రులను వేధిస్తుందని తమను రక్షించాలని, తమకి న్యాయం చేయాలని తల్లితండ్రులు హుజూర్ నగర్ ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికైనా ఆమెకి న్యాయం జరిగిందో లేదో వేచి చూడాలి

## పెద్దపల్లి జిల్లాలో జూలై 9 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




రానున్న 3 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో కోరారు, వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో జూలై 7 నుంచి జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.వో నెం.282 ను రద్దు చేయాలి..

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**




పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో నెం.282 ను వెనక్కి తీసుకొని రద్దు చేయాలనీ జిల్లా కలెక్టర్ పెద్దపల్లి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాలు మరియు స్థాపనల చట్టం, 1988 లోని సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటఎలకు పెంచుతూ జులై 5న జి.వో. 282 విడుదల చేసి, 10 గంటల పని దినాన్ని చట్టబద్ధం చేసింది. ఈ జి.వో పెట్టుబడిదారులు, కార్పోరేట్ల సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడింది. ఈ జీ.వో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారనీ అన్నారు.ఈ జీ.వోలో కార్మికుల రోజువారి పని గంటలను 8 గంటల నుండి 10 గంటలకు పెంచింది. వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నది.అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలు మించకుండా ఉండాలని తెలిపింది. ఈ జి.వో పల్ల సులభతర వ్యాపారంకు దోహదపడుతున్నది ప్రభుత్వం చెబుతున్నది.ఇది పెట్టుబడిదారులకు,కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్నది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకుర్చదనీ అన్నారు.కార్మిక రంగంలో సంస్కరణలు అమలు పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్సు అమలు చేసేందుకు ఊవ్విళ్ళురితున్న సందర్భంలో ఆ లేబర్ కోడ్లో ప్రతిపాధించిన 10 గంటల పని దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జి.వో.282 రూపంలో ముందుకుతీసుకరావడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు.జులై 9 దేశ వ్యాపిత సమ్మెకు సన్నద్ధం అవుతన్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను మరింత రెచ్చగొట్టే విధంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీ.వో నెం.282 తీసుకువచ్చి 8 గంటల పని 10 గంటలకు పెంచడం సరైంది కాదని వెంటనే జీ.వో నెం.282 ను వెనక్కి తీసుకుని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..లేని పక్షంలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు భూమాల చందర్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఇ నరేష్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, ఐ ఎఫ్ టి యు నాయకులు ఐ రాజేశం,ప్రసాద్,చింతల శేఖర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం ములకపాడు గ్రామంలోని యలమంచిలి సీతారామయ్య భవన్లో జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా అమలు చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, అలాగే కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మూడోవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ప్రాథమిక హక్కుల పైన, లౌకిక ప్రజాస్వామ్యం పైన దాడికి ప్రయత్నిస్తు కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని అని ఆయన ఆరోపించారు. ఖనిజ సంపద, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల్ని అడవుల నుండి వెళ్లగొట్టి అటవీ సంపదలు కార్పొరేట్ లకు హస్తగతం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. టైగర్ జోన్ పేరుతో ఆదివాసీలను, ఆదివాసి గ్రామాలను అడవి నుండి దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామీణ పేదలకు, భూమి లేని రైతులకు చేస్తానన్న సహాయం చేయాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా జరుగుతున్న ఈ సమ్మెను ప్రజలందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోర్స చిలకమ్మా కల్లూరు వీరభద్రం, కాక కృష్ణ, పెనుబల్లి ప్రసాద్, సోడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఎర్రజెండా ఎగిరినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది...

సిపిఐ పార్టీ పెదల రాజ్యం కోసమే ఏర్పడి పోరాడుతున్నది, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 7 (ప్రజా గొంతుక):




జిల్లా అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంచేతున్నారు అలాగే మల్డకల్ సీపీఐ మండల మహాసభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు విమర్శించారు అలాగే మల్డకల్ మండల కేంద్రంలో విఠలాపురం చెన్నయ్య అధ్యక్షతన జరిగిన నూతన మండల కమిటీ ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా బి.ఆంజనేయులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వాల్మీకి కమ్యూనిటీ హాల్ లో జులై 23న జరిగే సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిస్తూ..ప్రపంచంలో 150 దేశాలలో సమ సమాజ కోసం పీడిత తాడిత ప్రజల కోసం ప్రజల సమస్యలపై నిరంతరం నిస్వార్ధంగా ప్రశ్నిస్తున్నటువంటి పార్టీ ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని కొనియాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని ఆయన ధ్వజమెత్తారు.ఈ దేశంలో కుబేరులు చేస్తున్నటువంటి మోసపూరితమైన వ్యాపారాలు రాజకీయాల గురించి ఆయన ప్రజలకు తెలియజేశారు. మతం ముసుగులో మతం మత్తుతో ప్రజలలో మనస్పార్ధాలను పెంచుతూ..ఐక్యతకు తావు లేని సమాజాన్ని తయారు చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ.. భారతదేశంలోని ప్రజల అనుబం ధాలను చిన్నా భిన్నం చేస్తూ కొంతమంది రాజకీయాలు చేయడం ఎంత వరకు సమంజసం అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు.ఈ సందర్భంగా మల్డకల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మల్డకల్ మండల కార్యదర్శిగా గుంటన్న గారి రంగన్న ఎల్కూర్. సహాయ కార్యదర్శులు మద్దల బండ తిమ్మప్ప విటలాపురం చెన్నయ్య. కమిటీ సభ్యులు, గొంగడి గారి వెంకటేష్. తిమ్మప్ప.రాజు.కిష్టన్న రత్నం.రాముడు. చిన్న ఆంజనేయులు.ఉదయ్ కుమార్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ రాములు సర్వే నెంబర్ 803 ఏ లో 11 గుంటల భూమి, సర్వే నెంబర్ 815 ఏదో 3 గుంటలో భూమి గల్లంతు అయిందని, భూ భారతిలో సర్వే చేయించి న్యాయపరంగా కొత్త పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగాతహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కోండా రాజమ్మ సింగరేణి భూసేకరణ క్రింద తీసుకున్న నాలుగు గంటల భూమి లో 2 గుంటల కు మాత్రమే పరిహారం అందించారని, మరో 2 గుంటల భూమికి పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరు మండల కేంద్రం లో ఘనంగా ఎంఆర్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జెండా ఆవిష్కరణ విజయవంతం ఎంఆర్పీఎస్ మద్దూరు మండల ఇంచార్చ్ గడిపే రవి
మద్దూరు మండలం // ప్రజాగొంతుక ప్రతినిది // (ఏలూరి, బాలకృష్ణ)




సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రం లో, మహా జననేత పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జ్ గడిపే రవి మాదిగ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన కులాల ఉద్యమ రథసారథిభారత దేశ చరిత్రలో 30 సంవత్సరాలు ఎంఆర్పీఎస్ పోరాటం తెలుగు నేల మీద ఈదుములోడిలో పుట్టిందని. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ఉద్యమం అని అన్నారు.అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుంది డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమంసామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనదని అన్నారు. మాదిగ మరియు ఉపకులాల్లో ఆత్మస్థైర్యం.ఆత్మగౌరవానికి నాంది పలికింది. మాదిగ, మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి. అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అని అన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, గ్రామ శాక అధ్యక్షుడు కొమ్ము భాస్కర్, బొడికే పొలు, దామెర మల్లేశం, శ్రీధర్ రెడ్డి, శ్రీను, పల్లురి రాజు, మంగళ సాయిలు, మనోహర్, నర్సింగరావు, మహేష్, బాబు, పాకాల ఇసాక్, ముక్క నకేష్ తదితరులు పాల్గొన్నారు,

# జూలై 15 లోపు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జూలై 15 లోపు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ, మానిటరింగ్ కమిటీ ఎస్సి ఎస్టీ పిసిఆర్/పిఓఎ యాక్ట్ 1989 పెద్దపెల్లి జిల్లా నందు క్యాటగిరి ఎఫ్ నందు 5 అనధికార సభ్యుల ఎస్సీ ఎస్టీ చెందిన వారు సభ్యత్వం కొరకు, క్యాటగిరి జి నందు ముగ్గురు నాన్ అఫీషియల్ సభ్యులు స్వచ్ఛంద సేవ సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీలు కాకుండా ఉన్న జిల్లా పెద్దపెల్లి జిల్లాకు చెందిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు. ఆసక్తిగల ఎస్సీ ఎస్టీ చెందిన అభ్యర్థులు సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్ లు, ఫోటోలు స్వచ్ఛంద సేవ సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో జులై 15 సాయంత్రం 5 గంటలకు జిల్లా షెడ్యూల్ కులంలో అభివృద్ధి అధికారి కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని, ఈ కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి పారితోషకాలు ఉండవని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# సురక్షితమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే మా ప్రధాన లక్ష్యం.. రైల్వే జీఎం సందీప్ మాథుర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ స్పష్టం చేశారు.సోమవారం అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం రైల్వే జీఎం సందీప్ మాథుర్ మాట్లాడుతూ,, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ,వారి అంచనాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్లలో సౌకర్యాలను మెరుగుపరచడం అత్యవసరమని అన్నారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు,సురక్షితమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే మా ప్రధాన లక్ష్యం,అందుకోసం పనులను త్వరితగతిన, అత్యున్నత నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను అని ఆయన పేర్కొన్నారు.ఆధునీకరణ పనులు పూర్తి కావడంతో ప్రయాణికులకు విశాలమైన వెయిటింగ్ హాళు ,,అత్యాధునిక మరుగుదొడ్లు,మెరుగైన ప్లాట్‌ఫారమ్‌లు, ప్రయాణ సమాచార వ్యవస్థలు అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ ద్వారా తెలంగాణలోని అనేక రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు భారీగా నిధులు కేటాయించినట్లు సందీప్ మాథుర్ వెల్లడించారు.ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఆయన అన్నారు.తెలంగాణలో ఇప్పటికే పలు స్టేషన్లలో పనులు ప్రారంభమయ్యాయని,వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.నిరంతర పర్యవేక్షణ,నాణ్యతా ప్రమాణాల కట్టుబడి పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని,నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని జీఎం హామీ ఇచ్చారు.నిర్మాణంలో ఉపయోగించే ప్రతి వస్తువు నాణ్యతను,నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో నిర్ధారించడానికి కఠినమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తయితే పెద్దపల్లి ప్రాంత ప్రజలకు మెరుగైన రైలు ప్రయాణ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూలై 7 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముక్కెర ముఖేష్,తుడుం వెంకటేష్ ,మామిడి భాస్కర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ నాయకులు మంగలి నారాయణరెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రకాశం జిల్లా ఈద్ ముడనే గ్రామంలో 20 మంది యువకులతో దండోరా ఉద్యమాన్ని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమాన్ని స్థాపించడం జరిగిందన్నారు మందకృష్ణ మాదిగ మన తెలుగు రాష్ట్రాల లో బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారు అని అన్నారు ఎస్.సి.వర్గీకరణ చట్టాలు తేవడమే కాకుండా తెలుగు రాష్ట్రాలలో అమలౌతున్నటువంటి నిరు పేదల కోసం ఆరోగ్య శ్రీ,వితంతువులకు,వికలాంగులకు,వృద్ధులకు పింఛన్లను మందకృష్ణ మాదిగ డిమాండ్ల మేరకు అప్పటి ప్రభుత్వాలు ప్రజలకు అమలు చేశాయని.అంతే కాకుండా 2008 లో ఎస్సి వర్గీకరణ చట్టాన్ని రద్దు చేశారని తిరిగి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆత్మ బలిదానాల అనంతరం ఎస్.సి.వర్గీకరణ సవరణ బిల్లుకు పోరాడి మన ఎబిసిడి బిల్లును సాధించిన వ్యక్తి మందకృష్ణ మాదిగ చెందుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ , నాయకులు ఎంఎస్పీ నాయకులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడుమందకృష్ణ మాదిగ

మహేశ్వరం గడ్డపై ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు
ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల్ ఇంచార్జ్ బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో.. వేడుకలు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం మండల కల్వకోల్ గ్రామం లో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని కల్వకోల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండని కుమార్ మాదిగ ఉప అధ్యక్షుడు పెంజర్ల భాస్కర్ మాదిగ , కొండని మహేందర్ మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ మాట్లాడుతూ ... ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసింది అని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య శ్రీ, ఆసరా పెంక్షనులు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల ఉద్యోగాలు , మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించింది అని అన్నారు.ఈ ఫలితాలు అన్ని వర్గాలు పొందుతున్నారు అని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుంది అని అన్నారు.మూడు దశాబ్దాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించాం అని అన్నారు.అదే విధంగా మహేశ్వరం మండలం కేంద్రంలో అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మదిన ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. నిర్వహించిన గ్రామాలు..కల్వకోల్,మాన్సన్ పల్లి,పెండ్యాల,దుబ్బచర్ల,గట్టుపల్లి,సుభాన్పూర్,మాణిక్యమ్మ గూడ,అమీర్పేట,గొల్లూరు,నాగిరెడ్డి పల్లి,తుమ్మలూరు తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, తొంట జంగన్న మాదిగ, కుమార్ మాదిగ, సంతోష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, మల్లేష్ మాదిగ, అర్జున్ మాదిగ, శంకరయ్య మాదిగ, గణేష్ మాదిగ, ఆరడి వెంకటేష్ యాదవ్, శాయిని జైపాల్ రెడ్డి, బొజ్జం కిస్టయ్యా యాదవ్, పులిమామిడి పార్వతాల్ గౌడ్,బక్కని అశోక్, రామకృష్ణ గౌడ్, కొండని శేఖర్, బడుసు నాగరాజు, మల్లేష్ యాదవ్, రాములు మాదిగ, తిరుమలి కృష్ణ, తిరుమలి జంగయ్య , ప్రేమరాజ్, పెంజర్ల రాఘవేందర్,శ్రీకాంత్, ఎర్ర నవీన్ కుమార్, బావయ్య, కొండని శ్రీను, చంద్రయ్యా తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్లు భవనాల శాఖ, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో డిఎంఎఫ్టి, ఇతర నిధుల నుంచి రోడ్లు భవనాలు ,శాఖ ద్వారా చేపట్టిన బ్రిడ్జి, రోడ్లు, ఆసుపత్రి , పాఠశాల భవనాలు , ఇతర అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన 102 అభివృద్ధి పనులను సమీక్షించిన కలెక్టర్ వీటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్%డ%బీ భావ్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పది పని గంటలు జీఓ కాపీలు దగ్ధం

8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్
ప్రజా గొంతుక జులై 7 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి:రాష్ట్ర ప్రభుత్వం 8 పని విధానాన్ని ఎత్తేసి 10 గంటలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని రహదారిపై సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ కాపీలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఎత్తేసి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో బాగంగా 10 గంటలకు పెంచుతూ జీఓ జారీ చేసిందని ఈ నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ కి పతనం ఖాయమని హెచ్చరించారు.కార్మికుల కష్టం చెమట చుక్క రక్తపు బొట్టు నుంచి ఎందరో కార్మికుల బలిదానాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పని గంటలు పెంచితే కార్మిక వర్గం చూస్తుఊరుకోదని పెంచిన పని గంటలు తగ్గించే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై పోరుకు సిద్ధం అవ్వాలని అన్నారు.పని గంటలు 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందని అన్నారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈనెల 9 న జరిగే సార్వత్రిక సమ్మె లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బుగ్గా వెంకటమ్మ నర్సమ్మ,సోయం కృష్ణ,మేకల రమేష్,మద్దూరి వెంకట్రావు,కాంపసాటి నాగరాజు,రాజు,లక్ష్మయ్య,కృష్ణ,రత్తమ్మ,మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 10 గంటల పని విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

జేఏసీ కార్మిక సంఘం నాయకులు కలెక్టర్ కి వినతి పత్రం
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల కలెక్టరేట్ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని కార్మిక సంఘాల జే.ఏ.సీ నాయకులు డి బ్రహ్మనందం. ఐఎఫ్టిఐ రంజిత్ సిఐటియు దేవరాజ్ టి యు సి ఐ పౌలు ఏఐటీయూసీ కలెక్టర్ కుమార్ దీపక్ మెమోరండం అందజేసినారు ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని కోసం వేలాదిమంది కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేసి తమ రక్తాన్ని చిందించారు. ఆ పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమలైంది. 134 సంవత్సరాల క్రితం ప్రపంచ కార్మిక వర్గం సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పనికి బదులు 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం కోసం కార్మిక చట్టాలను మార్చడం జరిగింది. ఆ వెలుగులో నే నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాపింగ్ మాల్స్ లలో పెద్ద, కాంప్లెక్స్, దుకాణ సముదాయాల లలో పనిచేసే కార్మికులు 10 గంటల పని చేయాలని వారానికి 48 గంటలు పని చేస్తేనే ఓ.టి వర్తిస్తుందని సర్కులర్ విడుదల చేయడం జరిగింది. ఆ సర్కులను తక్షణమే రద్దు చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భగత్ రాజేష్, శేఖర్, (ఐ ఎఫ్ టి యు) ప్రకాష్, రాజేష్, ( సి ఐ టి యు) సదానందం ( టి యు సి ఐ) తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025

# సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి పటిష్ట చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పీఎం కుసుమ్ పథకం అమలు పై సమీక్ష..
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం కుసుమ్ పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిఎం కుసుమ్ పథకం క్రింద రైతులు లేదా రైతు సహకార సంఘాలు వారి భూమిలో 500 కిలో వాట్ల నుంచి 2 మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ సంస్థలకు ఉత్పత్తి చేసిన విద్యుత్తు ను అమ్మడం ద్వారా నెల నెలా ఆదాయం పొందవచ్చని తెలిపారు. మన జిల్లాలో 4 రైతు సహకార సంఘాల ద్వారా పీఎం కుసుమ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఒప్పందాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 9 నెలల కాలంలో 4 చోట్ల 1 మెగా వాట్ చెప్పిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయాలని, ఇక్కడ ఉత్పత్తి చేసే విద్యుత్తు ఎన్.పి.డి.సి.ఎల్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. టీజీ రెడ్కో నోడల్ ఏజెన్సీ సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. మార్కెట్ లో తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యత అంశంలో రాజీ పడకుండా చూడాలని, టాప్ 10 కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసే కార్యాచరణ తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసక్తి గల కంపెనీల నుంచి టెండర్లు ఆహ్వానించి, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ కు ఒప్పందం చేసుకోవాలని, ఈ ప్రక్రియ కు పకడ్బందీ మార్గదర్శకాల తయారు చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం భూమి లెవెలింగ్ పనులు ప్యాక్స్ పూర్తి చేయాలని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం నాబార్డు ద్వారా రుణాలు అందిస్తామని అన్నారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఇంటి పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే కాలనీలో వందల మంది లబ్ధిదారులు ఇంటి పై ప్యానెల్స్ ఏర్పాటు ముందు వస్తే కలెక్టరేట్ నుంచి అదనంగా 10 వేల రూపాయల సబ్సిడీ అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జూలై నెలాఖరు వరకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఆసక్తి గల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తం గా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.

తిరుమలయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామం లో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..
ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జ్ చింతిరాల నాగభూషణం మాదిగ తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్:





తిరుమలాయపాలెం మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు. మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం, మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలోని అన్ని కులాలు అన్ని మతాల సహకారంతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాదిగ జెండా జెండా ఆవిష్కరించడు అనంతరం. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసింది అని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య శ్రీ, ఆసరా పెంక్షనులు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల ఉద్యోగాలు , మహిళల కోసం పాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించింది అని అన్నారు.ఈ ఫలితాలు అన్ని వర్గాలు పొందుతున్నారు అని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుంది అని అన్నారు.మూడు దశాబ్దాలుగా ఏ బి సి డి వర్గీకరణ కోసం పోరాటం చేసి ఏబీసీడీ వర్గీకరణ సాధించాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్ కళాబృందం ఆటపాట కళాకారులు పెద్దపాక విజయ్ గంట వీరభద్రం తిరపయ్య, సుధాకర్ ఆటపాట నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లమల్ల ప్రతాప్, బత్తుల రాధాకృష్ణ, బెల్లం రమేష్,గద్దల సుధాకర్, పోలేపొంగు నరసింహారావు, కుమ్మరి కుంట్ల నాగరాజు, టేకుమట్ల బాబు,పోలేపొంగు ఉపేందర్, ఎమ్మార్పీఎస్ ఎర్రగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడు ధరమళ్ళ వెంకటేశ్వర్లు, హస్నాబాద్ గ్రామ అధ్యక్షుడు.మాగి వెంకన్న.గోవింద సుధాకర్, గోవింద అన్వేష్,చిత్రా నవీన్, గంట కృష్ణ, గుగ్గిళ్ళ అశోక్, పోలేపొంగు వెంకన్న, గద్దల సురేష్, గంట వీరభద్రం, గంట వీరయ్య, వేమూరి అచ్చయ్య, ఇసు మధు, గోవింద బన్ను,గోవింద సాగర్, వినోద్ వేమూరి సందీప్, గుగ్గిళ్ళ నాగేష్, వంగూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 07 (ప్రజాగొంతుక) :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సోమవారం ప్రత్యేక పట్టణ మహిళా సమైక్య మీటింగ్ ను కార్పొరేటర్ వార్డ్ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023 – 2024 మరియు 2024– 2025 సంవత్సరానికి గాను ప్రభుత్వము ఈ వారంలో జమ చేయడానికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వార్డ్ స్థాయిలో సమైక్య మీటింగ్లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను అందరికీ తెలియజేయవలసిందిగా సూచించమని అన్నారు. సర్కిల్ పరిధిలో మంజూరైనటువంటి వడ్డీ లేని రుణాల చెక్కులను త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణీ కార్యక్రమం చేపడతామని అన్నారు. ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్ మరియు యూసీడి సిబ్బంది, టీ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు వీణ, శేరిలింగంపల్లిలోని సమైక్య అధ్యక్షురాళ్లు, ఆర్ పీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం.. మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు

మహేశ్వరం గడ్డపై ఎమ్మార్పీఎస్ జెండా...దుబ్బచర్ల గ్రామంలో.. పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని దుబ్బచెర్ల గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 31వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని కల్వకోల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండని కుమార్ మాదిగ, ఉపాధ్యక్షుడు పెంజర్ల భాస్కర్ మాదిగ, కొండని మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఎం.ఆర్.పి.ఎస్ కేవలం మాదిగల కోసమే కాకుండా అన్ని అణగారిన వర్గాల హక్కుల సాధనకు కృషి చేసిందని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం పాస్ట్రాక్ కోర్టులు వంటి పలు అభివృద్ధి పథకాల సాధనలో ఎం.ఆర్.పి.ఎస్ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. మూడు దశాబ్దాలుగా జరుగుతున్న ఏ,బి,సి,డి వర్గీకరణ పోరాటంలో విజయం సాధించామని పేర్కొన్నారు.ఈ వేడుకలు మహేశ్వరం మండలంలోని కల్వకోల్,మాన్సన్ పల్లి, పెండ్యాల,దుబ్బచెర్ల,గట్టుపల్లి,సుభాన్పూర్,మాణిక్యమ్మ గూడ,అమీర్పేట్,గొల్లూరు,నాగిరెడ్డిపల్లి, తుమ్మలూరు తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ,ఎం.ఎస్.పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,తొంట జంగన్న మాదిగ,కుమార్ మాదిగ,సంతోష్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ,మల్లేష్ మాదిగ,అర్జున్ మాదిగ,శంకరయ్య మాదిగ,గణేష్ మాదిగ,ఆరడి వెంకటేష్ యాదవ్,శాయిని జైపాల్ రెడ్డి,బొజ్జం కిస్టయ్య యాదవ్,పులిమామిడి పార్వతాల్ గౌడ్,బక్కని అశోక్,రామకృష్ణ గౌడ్,కొండని శేఖర్,బడుసు నాగరాజు,మల్లేష్ యాదవ్,రాములు మాదిగ,తిరుమలి కృష్ణ, తిరుమలి జంగయ్య, ప్రేమరాజ్,పెంజర్ల రాఘవేందర్,శ్రీకాంత్,ఎర్ర నవీన్ కుమార్,బావయ్య, కొండని శ్రీను,చంద్రయ్య తదితరులు.

# మాజీ ఎంపీపీ రవీందర్ రావుకు పితృవియోగం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,ఖానాపురం మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు తండ్రి తక్కళ్లపెల్లి ఆగరావు సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో పరమపదించగా,నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ దొంతి మాదవరెడ్డి హాజరై లిఆగారావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ రవీందర్ రావు కు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే గారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు, నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ పుర ప్రముఖులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, విద్యార్థి నాయకులు, నర్సంపేట నియోజకవర్గం వ్యాపార వాణిజ్య పుర ప్రముఖులు ప్రభుత్వ అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, పత్రికా సోదరులు,తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాస్ ఆధ్వర్యంలో
ప్రజా గొంతుక జులై 7 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మండల నాయకులు గొడ్డ రాజు డాక్టర్ గంటా వెంకటేశ్వర్లు జై భీమ్ నరసింహా కమ్మపాటి మురళి కొట్టే శేషు.సిద్దిల వేణు.పింగిలి నాగేశ్వరావు.గొడ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి సామాజిక ఉద్యమాలు ద్వారా సకల జనులకు మేలు చేశారని ఆరోగ్యశ్రీ పథకం వికలాంగులు వితంతువులు గుండె జబ్బు పిల్లల కోసం ఇలా సమాజానికి సేవ చేయడం సమాజం అండగా ఉండడం ద్వారా వర్గీకరణ సాధించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దండోరా ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సన్మానం చేయడం జరిగింది అదేవిధంగా ఆయా గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు జెండా ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంటా రాము కొట్టే శేషు కాళ్ళ నాగరాజు ఖమ్మంపాటి మురళి గొడ్ల పెంటయ్య ఖమ్మంపాటి వసంత్ ఖమ్మంపటి ప్రసాద్ గొడ్ల రాఘవేంద్ర గొలమందల నారాయణ రాయి పుల్లారావు మండల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

లక్ష్మీనగరం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మహమ్మద్ మస్తాన్ వలి నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా అందజేశారు. తన తండ్రి మహమ్మద్ మజహారుల్లా బేగ్ (షహ) జ్ఞాపకార్థం పదివేల రూపాయలు విలువచేసే నోట్ బుక్స్ కాపీ రైట్ పుస్తకాలు పరీక్ష ఫ్యాట్స్ పలకలు పాఠశాలకు సంబంధించిన స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మస్తాన్ వలి ను పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డు నాగేశ్వరరావు, హైమావతి లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బేరి.వీరేందర్ రెడ్డి, మద్ది.సందీప్,గోసుల.వెంకట్, జమలాపురి.ఎల్లోజి,చింటూ తదితరులు పాల్గొన్నారు.



# గట్లకానిపర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూలై 7 :

హన్మకొండ జిల్లా శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ఉపాధ్యక్షులు బొమ్మకంటి రవి మాదిగ, మండల నాయకులు మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య మాదిగ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కుల పెద్దమనుషుల మరియు సభ్యులు బొమ్మకంటి కుమారస్వామి, చింతం రాజేందర్, రవిందర్, బొమ్మకంటి శ్రీకాంత్, కుమారస్వామి, మహేందర్, చిలుక సాంబయ్య, చేరారు, ఎల్లయ్య భద్రయ్య, ఆనందం తదితరులు పాల్గొన్నారు.







# స్కూల్ విద్యార్థులకు మోటివేషన్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూలై 7,

రామచంద్రపురం మండల్ లోని బీహెచ్ఈఎల్ లో విద్యా భారతి హై స్కూల్ లో ఈరోజు విద్యార్థులకు మోటివేషన్ ఇవ్వడానికి అజర్ అహ్మద్ వచ్చారు, అజర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా వ్రాయడం, కష్టపడి చదవాలి, ధైర్యముగా ఉండాలి, పెద్దలను టీచర్లను గౌరవించాలి, దేవుడిని శ్రద్ధతో కొలవాలి అని విద్యార్థులకు మోటివేషన్ చేస్తూనే, టీచర్లకి విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని వారిని తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది కావున టీచర్లు విద్యార్థులను అన్ని విధాల వారికి సూచనలు సలహాలు ఇవ్వాలని రేపటి భావితరాలకు వారిని బావిపౌరులుగా తీర్చిదిద్దాలని మోటివేషన్ ఇచ్చారు, అజర్ ఇచ్చిన మోటివేషన్ కి విద్యార్థులు టీచర్లు ఎంతో సంతోషించారు, అజర్ అహ్మద్ కి దామోదర్ రెడ్డి శాలువాయితీ సత్కరించారు, స్కూల్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి సీనియర్ సెక్రటరీ గాల్ రెడ్డి ట్రెజరర్ శ్రీనివాసులు ప్రిన్సిపల్ అనిత స్కూల్ టీచర్లు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు,

# చదవుదాం ఎదుగుదాంపేదరికానికిస్వస్తిపలుకుదాం

గిరిపుత్రులకు కొండంత అండగా......శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ.
విద్యతోనే పేదరికం పోతుంది.... డా. కృష్ణ చైతన్య స్వామి. ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం :



మన్యం లో అనేక సేవలు చేస్తున్న నృసింహ సేవా వాహిని సంస్థ గత కొన్ని సంవత్సరాలనుండి గిరిపుత్రులకు కొండంత అందగా నిలుస్తూ పేద బిడ్డలకు అక్షర జ్ఞానాన్ని అందిస్తున్నది. ప్రతి సంవత్సరం విద్యావికాసం అనే కార్యక్రమం ద్వారా కొన్ని వేల మంది చిన్నారులకు నోట్ బుక్స్ తో పాటు బ్యాగు లు ఇతర స్టేషనరి కిట్లు చేసి మన్యంలో పేద బిడ్డలకు ఓ వరం లా సేవలందిస్తున్నది శ్రీనృసింహ సేవా వాహిని. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ మన్యం లో అనేక గ్రామాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని పేదరికం రూపుమాపే సాధనం విద్య అని విద్యతోనే అభివృద్ధి ఉంటుందనే సంకల్పం తో దారితెన్ను లేని మారు మూల పల్లెల్లో ఈ విద్యా సంవత్సరం సుమారు 1500 మంది చిన్నారులకు ఈ బ్యాగుల కిట్లను అందజేశామని అన్నారు. ఈరోజు చర్ల మండలం లోని బూరుగుపాడు, చింతగుప్ప, ఆర్ కొత్తగూడెం గ్రామాలతో పాటు దుమ్ముగూడెం మండలం కొత్తదుమ్ముగూడెం లో సైతం చిన్నారులకు ఈరోజు బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మేము సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తున్నామని మేము చేస్తున్న సేవలు కనీసం ఒక్క కుటుంబం లో వెలుగులు నింపినా చాలని, ఇలా ప్రతి కుటుంబం లో మార్పులు వస్తే జన్మనిచ్చిన నేలకు సేవలు చేశామనే మా సంకల్పం నెరవేరుతుందని కేవలం విద్య ద్వారానే పురోగతి ఉంటుందని ఒక పేదవాన్ని ఉన్నతునిగా చేసే సాధనం విద్య మాత్రమే నని అన్నారు. సమాజ సేవే లక్ష్యం గా సాగుతున్న మా సేవా ప్రపంచం లో ఎంతో మంది ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తూ తరిస్తున్నారని నిజంగా హరిజన గిరిజన పల్లెల్లో ప్రతినిత్యం శ్రీనృసింహ భక్త కుటుంబం చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు. ఇంత చక్కని సేవలు మన్యం లో అందిస్తున్న సంస్థ సభ్యులకు మన్యం బిడ్డలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బడంగ్‌పేట్ వివిఎస్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం ముఖ్య అతిథులుగా కిచ్చన్న లక్ష్మారెడ్డి,దేపభాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా నిర్మించిన వి.ఎస్ కేర్ మల్టీ స్పెషాలిటీ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి,టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. కిచ్చన్న జ్యోతి వెలిగించి హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ:-ప్రజలకు సురక్షితమైన,సమగ్రమైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి ఆధునిక హాస్పిటల్స్ అవసరం. వి.ఎస్ కేర్ హాస్పిటల్ ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చే కేంద్రంగా నిలవాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,కార్యకర్తలు,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలుహర్షణీయం: కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 07 (ప్రజాగొంతుక) :

డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాల పై ప్రభుత్వం వడ్డీ మాఫి చేయడం హర్షణీయమని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమవారం చందానగర్ వేముకుంట మహిళా భవన్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి వేడుకలకు ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళా సమాఖ్య సభ్యులు, టౌన్ లెవల్ ఫెడరేషన్ సభ్యులు నగరంలోని మహిళలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆమె కోరారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఉద్బోధించారు.



# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 07 (ప్రజాగొంతుక) :

ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని శేరిలింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ, ఏఐటీయూసీ చందు, ఏఐటియుసి దానయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మతోన్మాదులకు అనుకూలంగా పనిచేస్తుందని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని అన్నారు. కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. శ్రామిక వర్గానికి ఉపాధి లేకుండా చేస్తున్నది సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి కానీ పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకుంటుంది కావున రేపు 9 న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను యావత్తు ప్రజలు సమ్మెలో పాల్గొనాలని వామపక్ష కార్మిక సంఘాలు ఐక్యవేదిక పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తుకారం నాయక్, రాంబాబు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, రాములు తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మంత్రులను కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలకి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు వాకిడి శ్రీహరి ని మరియు పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో సహచర శాసనసభ్యులు మరియు రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ మరియు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం
08 జూలై 2025

# శేరిలింగంపల్లి డివిజన్‌లోపర్యటించిన జోనల్ కమిషనర్, కార్పొరేటర్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 07 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే, డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గోపినగర్, నెహ్రూనగర్, లింగంపల్లి, పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు. బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్. కార్పొరేటర్ మాట్లాడుతూ.. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు, పలు కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్, పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు, అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష, ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, యుబిడీ మేనేజర్ విక్రమ్ చంద్ర, యూబిడి. డిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, యుబిడీ ఏంటమలజీ ఏఈ తనూజ, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్, సురేష్, కృష్ణ, యుబిడీ సూపెర్వైసర్ గోపాల్, ప్రభాకర్, రేణు, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:





మండల పరిధిలో ని వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్,మండల నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మగౌరవం మాదిగ,మాదిగ ఉపకులాలకు తరతరాలుగా అన్యాయం జరుగుతుందనే నేపథ్యంలో రాజ్యాంగం ప్రకారం.. జనాభా ధమాషా ప్రతిపాదిక రాజ్యాంగ బద్దంగా ఎవరి వాట వారికే దక్కే విధంగా రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో 1994 జులై 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ లో వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో స్థాపించారని అన్నారు.అంతేకాకుండా రిజర్వేషన్లకు పాటు అనేక సామాజిక ఉద్యమాలు చేసి,పాలకుల మెడలు వంచి,ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయించిన ఘనత ఎమ్మార్పీఎస్ ది అని కొనియాడారు.ఉద్యమ ప్రధాన లక్ష్యమైన రిజర్వేషన్లను అమలును ఆగస్టు ఒకటి 2024న సుప్రీంకోర్టు తీర్పు ద్వారా మందకృష్ణ ఈ ఘనత సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగులయ్య,పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మదిపాల్ వెంకట్,అంబేద్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షుడు పరిగి అశోక్,మందిపాల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొగులయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య,చౌడాపూర్ గ్రామం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మిద్దె ప్రభు,ఉపాధ్యక్షుడు పరిగి భరత్,అంబేద్కర్ సంఘాల సలహాదారుడు మొగిలిగిద్ద ప్రసాద్,మల్కాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోవర్ధన్,చెన్నయ్య,ఆనంద్,శ్రీను,నరసింహులు,బన్నీ,నర్సింలు,రవి,నరసింహ నాయక్,నసీర్,జంగయ్య,చందు,రాజు,కర్ణాకర్,మాసయ్య,లింగం,సామి,శ్రీనివాస్, శివ,జంగయ్య,మాసయ్య,లింగం తదితరులు పాల్గొన్నారు.

# వర్గపోరుకు, అసమ్మతి రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ గుజ్జుల రామక్రిష్ణ రెడ్డి

**విలేకరుల సమావేశంలో పెద్దపల్లి బీజేపీ నాయకులు**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**



పెద్దపల్లి నియోజకవర్గంలో పార్టీ నియమాలకు విరుద్ధంగా తప్పుడు ఆరోపణలతో మీడియా సమావేశాలు నిర్వహించిన గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గం నాయకుల ప్రకటనల్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఏళ్ల తరబడి వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, పార్టీపై, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పైన తప్పుడు ఆరోపణలు చేయడమే గాక, కార్యకర్తల్ని రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం బాధాకరం. ఖండనీయం గత 30 ఏళ్లుగా గుజ్జుల రామకృష్ణారెడ్డి పార్టీని తమ వ్యక్తిగత సంస్థగా నడుపుతూ, అసమ్మతి కార్యకలాపాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఒకప్పటి కేంద్ర మంత్రి సిహెచ్ . విద్యాసాగర్ రావు ని టార్గెట్ చేసి తన స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం బ్లాక్ మెయిల్ కు పాల్పడి, తర్వాత బండి సంజయ్ పై కూడా అసమ్మతి రాజకీయాలకు తెరతీసి గుజ్జుల, ఇప్పుడూ అదే కుట్రచేసి పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గీయుల బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌లు, పెద్దపల్లి వ్యాపారులను వేధించడం వంటి చర్యల వల్ల పార్టీ పరువు దెబ్బతిన్నదనే విషయం పెద్దపల్లి ప్రజలందరికీ కార్యకర్తలకు తెలిసిందే.ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతీ సారి డిపాజిట్ కోల్పోయిన గుజ్జుల రామకృష్ణారెడ్డి గారు, తన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం కుమ్మక్కై పెద్దపల్లిలో బీజేపీ పతనానికి కారణమయ్యారు. ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు కిరాయి ఇంటిలో ఉన్న ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక పెద్దపెద్ద భవనాలు ఎలా నిర్మించారని భారీగా ఆస్తులు ఎలా కూడబెట్టారో ఆయన చేసిన వ్యాపారాలేమిటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. గుజ్జుల వర్గం నాయకులుగా చెప్పుకుంటూ నిన్న ప్రెస్ మీట్ లో మాట్లాడిన నేతలు ఆయన పేరు చెప్పి పెద్దపల్లి పట్టణంలోని చేస్తున్న బ్లాక్ మెయిల్ లు, అక్రమ వసూళ్ల దందాను త్వరలో ఆధారాలతో సహా బయట పెడతామని చెప్పారు. బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడే గుజ్జుల రామకృష్ణారెడ్డి, ఆయన అనుచరులు పార్టీ కోసం క్రమశిక్షణతో పని చేస్తున్న మమ్మల్ని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. పార్టీ ని కూడా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నోసార్లు బ్లాక్ మెయిల్ చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోకరీంనగర్ లో ఆయన కట్టుకున్న ఇంటి నిర్మాణానికి ఇటుకలు, కంకరల తరలించేందుకు క్రషర్ యజమానులను బెదిరించిన మీరు పార్టీ కోసం 30 ఏళ్లుగా పూర్తి సమయ కార్యకర్తగా, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తన జీవితాన్ని త్యాగం చేసిన దుగ్యాల ప్రదీప్ కుమార్ ను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంటుందన్నారు. బీజేపీని ప్రయివేట్ పార్టీ లాగా పెద్దపల్లిలో నడుపుతున్న గుజ్జుల కబంధ హస్తాల నుండీ విడిపించి కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీని నడుపుతున్నాడని, తమ ఆదాయ మార్గాలు మూసుకుపోతున్నాయనే అక్కసుతోనే గుజ్జుల అనుచరులు దుగ్యాల ప్రదీప్ గారిపై అవాకులు చెవాకులు పేలుతున్నారని పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణకు తూట్లు పొడిచేలా వర్గపోరుతో పెద్దపల్లిలో బీజేపీ పతనానికి కారణమవుతున్న గుజ్జుల మరియు ఆయన అనుచరుల కార్యకలాపాలను రాష్ట్ర నాయకత్వం వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం. పార్టీకి నిజమైన అంకితభావంతో సేవ చేస్తున్న మేం, ఇటువంటి అవినీతిపరులు, పార్టీ శత్రువుల విమర్శలకు భయపడేది లేదు. ప్రజల మద్దతుతో, పార్టీ నియమ నిబంధనలతో ముందుకు సాగుతామని తెలియచేస్తున్నాం.శిలారపు పర్వతాలు పట్టణ మండల అధ్యక్షులు రాకేష్ వేల్పుల రమేష్ కారంగుల శ్రీనివాస్ చిలువెరు సంపత్ కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ చిలుక తిరుపతి తంగెడ రాజేశ్వరరావు ఈర్ల శంకర్ సంపత్ రావు శ్రీకాంత్ కిరణ్ గుడ్ల సతీష్ ఒల్లే తిరుపతి తీర్థాల కుమార్ మెరుగు సరంగం తోట శ్రీదర్ బోడ్డుపల్లి కుమార్ ముంజ రాజేంద్రప్రసాద్ సబ్బు మల్లయ్య పలువురు పాల్గొన్నారు.

# హరితహారం వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె

ప్రజావంతుక జులై 7 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట:అశ్వరావుపేట మండల కేంద్రం లో మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరితహారం వనమహోత్సవ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు అటవీశాఖ,పోలీస్ శాఖల తో పాటు పలు శాఖల అధికారులు కార్యక్రమంలో భాగమయ్యారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో స్థానిక ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి మొక్కల పెంపకం ప్రాముఖ్యతను తెలియజేశారు.విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రీన్ ఇండియా కలను నెరవేర్చే దిశగా ముందడుగు వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి దానికి సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించగలమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మక ప్లకార్డులు బాటిల్ గార్డెనింగ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో పాల్గొంచ డీఎఫ్ఓ కే.దామోదర్ రెడ్డి,అశ్వారావుపేట,దమ్మపేట ఎఫ్ఆర్ఓ లు మురళీ,శ్రీనివాసరావు,రెండు మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది తహశీల్దార్ సీహెచ్వీ రామకృష్ణ,మండల పరిషత్ ప్రత్యేక అధికారి పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ప్రదీప్,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ఎంఈఓ పొన్నగంటి ప్రసాదరావు,ప్రధానోపాధ్యాయులు పి.హరిత,ఎన్.కొండలరావు,భావ్ సింగ్,టి.సంగీత,సీఐ నాగరాజు రెడ్డి,అదనపు ఎస్ఐ వీ.రామ్మూర్తి,ప్రభుత్వ జూనియర్ కళాశాల ముస్లిం మైనార్టీ గురుకులం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు అల్లు అనిత,తూము సంగీత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలి

ఒలిగే నర్సింగరావు ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మంగళవారం రోజున గ్రామపంచాయతీ దగ్గర గణేష్ ఐ కేర్ ఆపికల్స్ వారు ఉచిత శిబిరం నిర్వహిస్తున్నారు కావున గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దుగ్గొండి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు తెలియజేశారు సందర్భంగా మాట్లాడుతూకంటి చికిత్స ఉచిత ఆపరేషన్లు చేయించుకునేవారు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకుని రాగలరు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు

# మంఖల్ గ్రామంలో అంగన్వాడి సెంటర్లో స్టేషనరీ పంపిణీ చేసిన లావణ్య జగన్

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు తెలంగాణ ఉద్యమ మహిళ నాయకురాలు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మంఖల్ గ్రామంలో.. బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు ఆధ్వర్యంలో. చిన్నారులకు స్టేషనరీ పలకలు వివిధ రకాల స్టేషనరీలు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది అంతేకాకుండా తల్లిదండ్రులు మరియు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం తుక్కుగూడ కాంట్రాక్టర్ అంగన్వాడి మంఖల్ సి డి పి ఓ శాంతి శ్రీ సూపర్వైజర్ విద్యావతి అంగన్వాడీ టీచర్స్ జి నిర్మల, కే వెంకటేశ్వరి, టీ మమత, హెల్పర్స్ ౧- పద్మ, ప్రియాంక, పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దు

సురక్ష పోలీస్ కళా బృందం మహబూబ్ నగర్.
ప్రజాగొంతుక,చౌడాపూర్:మహబూబ్ నగర్ జిల్లా





ఎస్పీ జానకి ఆదేశాల మేరకు సురక్ష పోలీస్ కళాబృందం మరియు మహబూబ్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో మండల పరిధిలో ని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బసప్ప సమక్షంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సురక్ష పోలీస్ కళాబృందం మరియు ప్రధానోపాధ్యాయులు బసప్ప మాట్లాడుతూ "జీవితంలో ఉన్నతంగా జీవిస్తూ,మీ కుటుంబానికి అండగా ఉంటూ, సమాజానికి మేలు చేయాలనుకనే మీలాంటి యువతకు,అవరోధంగా లేదా అడ్డుపడే నాలుగు అంశాల గురించి" విద్యార్థి విద్యార్థులకు అవగాహన చేయడం జరిగినదని అన్నారు.అందులో ఒకటి ప్రేమ, రెండు బాల్య వివాహాలు,మూడు పోక్సో కేసులు మరియు నాలుగు మత్తు పదార్థాలకు బానిస కావడం. విద్యార్థులు ఎవరు కూడా ఈ వయసులో ప్రేమ జోలికి వెళ్లకుండా ఉపాధ్యాయులు చెప్పినా పాఠాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని బుద్ధిగా చదువుకోవాలని సూచించారు.అలాగే ప్రేమ అనే ముసుగులో పడకుండా,యుక్త వయస్సు రాకుండానే వెళ్లిపోయి ఎవరికి తెలియకుండా పెళ్లిళ్లు చేసుకోవడం వలన మీ జీవితాన్ని స్వయంగా మీరే నాశనం చంసుకుంటున్నారని అన్నారు.అలాంటి వారిపై ఫోక్సో కేసులు నమోదు చేసి చట్టపరమైన శిక్షలు వేయిస్తున్నామని హెచ్చరించారు.అలాగే మీకు తెలిసిన వారిలో ఎవరికైనా బాల్య వివాహం చేయదలుస్తుంటే వెంటనే 1098 కి కాల్ చేసి వివరాలు తెలుపవలసిందిగా కోరారు. మద్యపానం మరియు డ్రగ్స్ కి అలవాటు పడకుండా బాగా చదువుకొని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు.సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నతంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నవాబ్ పేట ఎఎస్ఐ, పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగాఎమ్మార్పీఎస్ 31వఆవిర్భావదినోత్సవంవేడుకలు

ఘనంగా మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్,(జులై 07)సూర్యాపేట:





జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ వద్ద ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుసూర్యాపేట వినయ్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా ఇంచార్జీ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ జెండా ను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ మహిజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి పల్లెర్ల సుధాకర్ మాదిగ మాట్లాడుతూజి మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ పతాకంతోనే మాదిగ జాతికి ఆత్మగౌరవం, ఆస్తిత్వం, మాదిగ జాతి హక్కులు సాధించుకున్నామని తెలిపారు. ఈ జెండాతోనే సమాజంలోని పేద వర్గాల పక్షాన ఉద్యమించి దేశంలో ఎవరూ చేయని పోరాటాలతో ఫలితాలు సాధించామని హర్షం వ్యక్తం చేశారు. ఈ జెండాతోనే జాతి మొత్తం ఏకీకరణ జరిగి మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారంతో మాదిగ జాతి ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో నిలిచిందని అన్నారు.ఈ 31 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో మాదిగల తో పాటు సమాజంలోని అన్ని పేద వర్గాల ప్రజల కొరకు గుండె జబ్బుల ఉద్యమం, వికలాంగుల పక్షాన, వితంతువుల పక్షాన, మహిళల పక్షాన, అనాథల పక్షాన, ముస్లింల పక్షాన మరియు అట్రాసిటీ కాపాడుకునే ఉద్యమం, ప్రమోషన్లలో రిజర్వేషన్లు వంటి అనేక ఉద్యమాలు నిర్వహించి ఫలితాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ కు మందకృష్ణ మాదిగ కి ఉందని అన్నారు. మానవతాఉద్యమాల మహాజన నడిపిన ఉద్యమ నేతకుదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు రావడం గర్వ కారణమని. జాతికి సమాజానికి ఒక మహా నాయకుడిని మంద కృష్ణ మాదిగ గారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీ ,ఎస్ ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, చింత జాన్ విల్సన్ మాదిగ,గొల్లపల్ల కృష్ణ మాదిగ, మారపల్లి సావిత్రి, పిడమర్తి నాగేశ్వరి, మామిడి సంజీవ, ఎర్ర వీరస్వామి మాదిగ, కనుకుంట్ల వెంకన్న మాదిగ, బోడ శ్రీరాములు మాదిగ, ములకలపల్లి మల్లేష్ మాదిగ, గంట బిక్షపతి మాదిగ, బొడ్డు విజయ్ కుమార్ మాదిగ, మాదిగ ప్రజా ప్రతినిధులు జీడి బిక్షం మాదిగ, వల్దస్ దేవేందర్ మాదిగ, వల్దాస్ సౌమ్య జానీ మాదిగ, విహెచ్ పిఎస్ నాయకులు గడ్డం ఖాసీం, స్నేహలత చౌదరి, జహీర్ బాబా, చింత సతీష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు







# కృష్ణవేణి పాఠశాలలో లో ప్లే జోన్‌నినూతనంగా ప్రారంభించిన పాఠశాలడైరెక్టర్‌నిమ్మల లక్ష్మారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:07

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక కృష్ణవేణి పాఠశాలలో లో ప్లే జోన్ ని నూతనంగా ప్రారంభించిన పాఠశాల డైరెక్టర్ లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు పిల్లలకు మానసిక ఉల్లాసం ఉండడానికి ఆటలు పిల్లల్లో ఎంతో ఉత్సాహం నింపుతాయని అన్నారు. విశాలమైన మైదానం లో ప్రైమరీ పిల్లలకోసం ఈ ప్లే జోన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓదెలలో ఘనంగా పీరీల పండుగ వేడుకలు..



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్రంలో రంగుల దుకాణం వద్ద పీర్ల పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, పురాతన మైన పండుగలలో పీరీల పండుగ ఒకటి అని అన్ని కులాలు అన్ని మతాలు ఇదే విధంగా పండుగలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు క్యాతం వెంకటేశ్వర్లు, అప్పని తిరుపతి. ఎండి సర్వర్, ఇమ్రాన్, మైనార్టీ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను బాధితునికి అప్పగించిన ఎస్ఐ దీకొండ రమేశ్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న పిట్టల మహేష్ అనే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ నెంబర్లను సెయిర్ పోర్టల్ ద్వారా వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయాగ సెయిర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసిన ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ను పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేశ్ రికవరీ చేశారు. అట్టి సెల్ ఫోన్ ను సోమవారం ఎస్ఐ పోలీసు స్టేషన్ నందు బాధితునికి అందజేశారు.అట్టి మొబైల్ విలువ సుమారు రూ.18,000/- ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేశ్ మాట్లాడుతూ... ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సెయిర్ పోర్టల్ ద్వారా అట్టినెంబర్ ను వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సెయిర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం
08 జూలై 2025



## డ్రంప్ యాడ్ వరకు మట్టి రోడ్డు పనులు పూర్తి.

### సొంత నిధులతో చేయించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 07:మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం,పోతారం గ్రామంలో సబ్ సెంటర్ నుంచి డంప్ యార్డ్ వరకు ఉన్న రోడ్డు లో కల్వర్టు నిర్మాణం లేక గ్రామంలో గత ఐదు రోజుల నుంచి చిత్త సేకరణ ఆగిపోవడం జరిగింది. చెత్త సేకరించే డాక్టర్ వెళ్లడానికి రోడ్డు బాగాలేక చెత్త సేకరణ గ్రామంలో ఆగిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట మహేందర్ తన సొంత డబ్బులతో జెసిపి సహాయంతో కల్వర్టు నిర్మాణ చర్యలు చేపట్టడం జరిగింది. గ్రామస్తులు పుట్ట మహేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## రెండు రోజుల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 07 (ప్రజాగొంతుక) : ప్రజా షెల్టర్ కాలనీలో ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ పైపులు చిన్న సైజులో ఉండడంతో ఆ కాలనీకి ఆనుకొని ఉన్న కాలనీలో డ్రైనేజీని ప్రజాశెల్టర్ కాలనీలో కలపగా నిత్యం డ్రైనేజీ పొంగుతూ కాలనీవాసులు తాగే మంచినీటి సైతం కలుషితమై స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతూ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజ్ వెంటనే మరమ్మతులు చేయాలని రవికుమార్ యాదవ్ అధికారులను కోరారు. ఇష్టానుసారంగా డ్రైనేజీ వ్యవస్థను దారి మళ్ళించి ఇతర కాలనీల మీద వదిలేసి చోద్యం చూస్తున్న అధికారులను నిలదీస్తూ రెండు మూడు రోజుల్లో ప్రజా షెల్టర్ కానీవాసుల సమస్యను పరిష్కరించాలని జిహెచ్ఎంసి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అధికారులను రవి కుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శివారెడ్డి, శంకర్, కిరణ్, వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డమ్మ నాయకులు రాఘవేంద్రరావు, లక్ష్మణ్, మాణిక్, రాజేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్, శివరాం,రామకృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, రాము, పట్టాభిరామ్, మొదలగు వారు పాల్గొన్నారు.



## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న దుమ్ముగూడెం గ్రామవాసి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా దుమ్ముగూడెం గ్రామ నివాసి అయిన లంక కనకదుర్గాదేవి ఒకేసారి మూడు బంగారు పథకాలను అందుకున్నారు. ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో యూనివర్సిటీ టాపర్ గా నిలిచినందుకుగాను సోమవారం వరంగల్ కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సందర్భంగా గవర్నర్ చేతుల మీదుగా మూడు బంగారు పథకాలను ఆమెకు అందజేశారు. దుమ్ముగూడెం మండల టిఆర్ఎస్ నాయకుడు లంకా శివ సతీమణి లంకా కనకదుర్గాదేవికి ఈ గౌరవం దక్కడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో పాటుగా పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా ఎం ఆర్ పి ఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూలై 07 (ప్రజాగొంతుక) : ఎం ఆర్ పి ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న పుట్టిన రోజు సందర్భంగా శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ సిద్ధిక్ నగర్ అంబేద్కర్ సర్కిల్లో డివిజన్ నాయకులు జగపతి అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ సీనియర్ నాయకులు కుమ్మరి సత్యనారాయణ మాదిగ తిరుపతి రెడ్డి,భాస్కర్ ఆర్య వైశ్య,యాదయ్య గౌడ్, సాగర్ చౌదరి,రవీందర్ రెడ్డి,రాము యాదవ్,యాదగిరి యాదవ్,నందు మాదిగ,నయిమ్ భాయ్,గణపతి,దిలీప్,వరలక్ష్మి మాదిగ,సరోజ చిందు కులంశేఖర్ చిందు కులం,రాము మాదిగ,బసవరాజు మాదిగ,సదర్ సాయి,శేఖర్ మాదిగ,దాసు మాదిగనర్సింగ్ మాదిగ,కృష్ణ మాదిగ, రఘులు అందరూ కలిసి పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ, చేయడం జరిగింది. అనంతరం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియచేసుకోవడం జరిగింది. అనంతం బస్తి పెద్దలకు శ్రేయోభిలాశులకు సన్మానం చేయడం జరిగింది. అనంతరం ఎం ఆర్ పి ఎస్ సీనియర్ జాతీయ నాయకులు కుమ్మరిసత్యనారాయణ మాదిగ మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ 30 ఏండ్ల పోరాటాన్ని వాస్తవాలను ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితాలను ఆరోగ్య శ్రీ పథకం, ఎలా వచ్చింది, వృద్ధులు, వితంతులు, వికలాంగులు పింఛన్లు ఎలా వచ్చాయి, రేషన్ బియ్యం పెంపు, ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్ లలో రిజర్వేషన్లు పెంపు, ఆర్ టీ సి సంస్థను కాపాడుకోవడం,మరి ఎన్నో విషయాలను తెలియచేయడం జరిగింది... రాబోయే రోజుల్లో సామాజిక ఉద్యమానికి అందరూ తోడు అండగా ఉండాలని ఐత రమేష్ మాదిగ, కోడిచెర్ల ప్రేమ్ కుమార్ మాదిగ లు పిలుపు ఇవ్వడం జరిగింది

## ఓల్డ్ హైదరాబాద్ రోడ్డును ఓపెన్ చేసి మల్లంపేట ప్రజల కష్టాలు తీర్చండి.









ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్మల్లంపేట్ గ్రామానికి గతంలో ఉన్న ఓల్డ్ హైదరాబాద్ రోడ్డును వెంటనే ఓపెన్ చేయాలని మల్లంపేట్ బీజేపీ నాయకులు ఎంబరి ఆంజనేయులు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ కివినతపత్రం అందజేశారు. మల్లంపేట్ గ్రామంలో రోడ్డుపై బైఠాయించి తమ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని ధర్నా నిర్వహించి మల్లంపేట వాసుల ట్రాఫిక్ కష్టాలు తీర్చాలని కోరడం జరిగింది. విలేజ్ కి వెళ్లాలంటే బాచుపల్లి మీదుగా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి వస్తుందని వృద్ధులు, గర్భిణి స్త్రీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రణీత్ ఆంటీలియా లోపలినుంచి విలేజ్ కి వెళ్ళే పాతరోడ్డు ఓల్డ్ హైదరాబాద్ దారిని అక్రమంగా మూసివేసి ప్రహరీగోడను నిర్మించి అక్రమంగా కమాన్ లు నిర్మిస్తున్నారని అన్నారు. దీనివలన మల్లంపేట్ గ్రామానికి రాకపోకల విషయంలో ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గతంలో ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడంపై విసుకు చెంది హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేయగా కమిషనర్ స్పందించి మల్లంపేట్ గ్రామనికి పాత రోడ్ మ్యాప్ లో ఉన్న ఓల్డ్ హైదరాబాద్ రోడ్డును ప్రహరి గోడను తొలగించి రోడ్డును ఓపెన్ చేయడం జరిగింది .హైడ్రా అధికారులు వెళ్లిన వెంటనే ప్రణీత్ ఆంటీల యాజమాన్యం తిరిగి రోడ్డును మూసివేయడం జరిగింది.తిరిగి మల్లంపేట పాత రోడ్డును ఓపెన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక ప్రజలతో కలిసి దారి వదిలేవరకు పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గండ్లశ్రీనివాస్, కొండ శ్రీకాంత్, గాండ్లబలరాజ్, అనిల్ రెడ్డి, లక్ష్మి శ్రీనివాస్, మల్లంపేట్ మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ , శ్రీనివాస్ గుప్తా, అంజయ్య, శ్రీధర్, గణేష్, నందు, కొల్లూరు ప్రసాద్, కోమటి నందు, కోమటి శ్రీనివాస్, నర్సింగ్ రావు, భాస్కర్, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, స్థానిక దుర్గమ్మ మాత గుడి నుండి బచ్చన్నపేట చౌరస్తాఎమ్మార్పీఎస్ గద్దె వరకు రాలిగా వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి బోడ సునీల్ మాదిగ పాల్గొని జండా ఆవిష్కరణ చేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 సంవత్సరాల పుట్టినరోజు వేడుకలను కేక్ కటింగ్ చేసి ప్రజలకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమలో, పాకాల కుమారస్వామి మాదిగ, సీనియర్ నాయకులు ఆల్వాల నరసింగరావు మాదిగ, నల్ల అంజయ్య, జిల్లా కార్యదర్శి అల్వాల రాజు, మాజీ మండల అధ్యక్షులు గిద్దల రమేష్, మాజీ మండల అధ్యక్షులు అలవాల అనిల్ కుమార్, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు ఆల్వాల విజయ్ కుమార్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు తుడుం రాజు కుమార్, బేడ బుడగల మండల అధ్యక్షులు సిరిపాటి రామదాస్, గంధ మల్ల ఇస్తారి, అల్వాల ఉదయ్, అల్వాల నిఖిల్, వాళ్ల దినేష్,మొద్దు భాస్కర్, బొట్ల గణపతి అలింపుర్ అధ్యక్షులు కొమ్ము శ్రీకాంత్ మాదిగ, పాకాల నరసింహులు, శ్రీను, పొచ్చన్నపేట బొంకురి శివాజీ,కొడువాటూర్ బంధరపు నరేష్, రాంచంద్రగూడెం బింగి రవి, కేసిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు తుడుం సందీప్, బొడ్డు నవీన్, చిలకమ్మా, మల్లమ్మ, గుడ్ల లక్ష్మి, పోచమ్మ, సిద్దయ్య, నరసయ్య, మరియు గ్రామ యువత తదితరులు పాలొగొన్నారు.